WWW.KALAMNIGHA.COM
కలం నిఘా
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : గురువారం, 25 జూలై 2024
సంపుటి: 14, సంచిక: 111, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## నేడు తెలంగాణ బడ్జెట్ సమర్పణ

### బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి విక్రమార్క



హైదరాబాద్ జూలై24 (నిఘా న్యూస్): తెలంగాణ అసెంబ్లీలో ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. బుధవారం బడ్జెట్ అన్యాయాలపై చర్చించిన అనంతరం శాసనసభ నేటికి వాయిదా పడిరది. మధ్యాహ్నం సభ తిరిగి ప్రారంభం కానుంది. మధ్యాహ్నం 12 గంటలకు డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి మిగతా2లో..

### ఆగస్ట్ 2వరకు...
## అసెంబ్లీ సమావేశాలు

02



# కేంద్ర బడ్జెట్...
# మోడీ జాగీరు కాదు

### రాష్ట్రాలు కట్టే పన్నులను ఇష్టారాజ్యంగా పంచడంపై నిరసన



### మోడీ సొంత ఆస్తులను రాష్ట్రాలకు పంచడం లేదు
### ప్రధానిని ఎన్నో అడిగాం ఒక్కటి కూడా ఇవ్వలేదు

కెసిఆర్ కలిసి వస్తే ఢిల్లీలో ధర్నాకు సిద్ధం
రాష్ట్రాలు కట్టే పన్నులతో
మిత్ర బృందానికి మేలు చేయడం సరి కాదు
తెలంగాణకు జరిగిన అన్యాయంపై అసెంబ్లీ తీర్మానం
ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ
కేంద్రం తీరుపై వాడీవేడీగా సభలో చర్చ
నీతి ఆయోగ్ భేటీ బహిష్కరణ
సిఎం ప్రకటనను వ్యతిరేకిస్తూ బిజెపి వాకౌట్

హైదరాబాద్ జూలై24 (నిఘా న్యూస్): కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చించిన అసెంబ్లీ కేందరం తీరును నిరసిస్తూ ఏకగ్రీవంగా తీర్మానానికి బుధవారం తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. 'కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ ను రాష్ట్రాలకు అవసరాల నిమిత్తం పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. మోడీ తన కుర్చీని కాపాడుకోవడం కోసం మిత్ర బృందాన్ని సంతృప్తి పరచడం కోసం నిధులను కేటాయించడాన్ని ఆయన వ్యతిరేకించారు. మోడీ ప్రధానిగా తన సొంత ఆస్తులను ఎవరికి పంపిణీ చేయడం లేదని ప్రజలు కట్టే పన్నులనే రాష్ట్రాలకు తిరిగి చెల్లిస్తున్నారని, అందులోనూ సమన్యాయం జరగడం లేదని ఆయన ఆరోపించారు. విపక్షాలు కలిసి వస్తే ఢిల్లీలో ధర్నాకు తాను సైతం సిద్ధమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. బీజేపీ మినహా అన్ని పార్టీలు ఈ తీర్మానంపై తమ అభిప్రాయాలను తెలిపాయి. బీజేపీ మాత్రమే ఈ తీర్మానాన్ని వ్యతిరేకించింది. తీర్మానానికి వ్యతిరేకంగా బీజేపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం మిగతా2లో..

### నేను రేవంత్‌లా... సోనియాకు
## బానిసను కాను

బడ్జెట్‌పై కాంగ్రెస్ బిఆర్ఎస్ పోటీపడి విమర్శలు
తెలంగాణకు ఎన్నో ప్రయోజనాలు సమకూరాయి
బయ్యారం ఉక్కు సాధ్యంకాదనే పెట్టలేదు
పునర్విభజన చట్టం కింద వేలకోట్ల అభివృద్ధి పనులు
అసెంబ్లీలో తీర్మానంపై మండిపడ్డ కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ జూలై24 (నిఘా న్యూస్): భారాస, కాంగ్రెస్ నేతలు పోటీపడి మరీ ప్రధాని మోదీని విమర్శిస్తున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందని, ఓట్ల కోసం తప్ప ప్రజలకు నిధులు ఖర్చు చేయట్లేదని ఆరోపించారు. సంక్షేమ పథకాల కోసం కేంద్రం రూ. 6లక్షల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని భారాస, కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్న నేపథ్యంలో ఆయన దిల్లీలో విలేకరులతో మాట్లాడారు. పునర్విభజన చట్టం కింద అనేక హామీలు అమలు చేశాం. రామగుండంలో విద్యుదుత్పత్తి కేంద్రం ఏర్పాటు చేశాం. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి మిగతా2లో..

## ఢిల్లీలో తుగ్లక్ రెడ్డి ధర్నా

అసెంబ్లీని వదిలి ధర్నాలు చేయడమా
జగన్ హయాంలోని అరాచకాలపైనా ఎగ్జిబిషన్ పెట్టాలి
హెూంమంత్రి వంగలపూడి అనిత ఎద్దేవా



అమరావతి జూలై24 (నిఘా న్యూస్): ఢిల్లీలో జగన్ చేపట్టిన ధర్నాపై టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీకి ఎగ్గొట్టాలనే ధర్నాలు చేస్తున్నారన్నారు. ఢిల్లీ వెళ్ళి తుగ్లక్ రెడ్డి ధర్నా చేయడం సిగ్గుచేటన్నారు. జగన్‌కు రెడ్ బుక్ అంటే భయపడుతున్నారని ఢల్లీ వెళ్ళి అక్కడ కూడా రెడ్ బుక్ అని మాట్లాడుతున్నారని, ప్రతిపక్ష హెూదా లేకపోయినా ప్రతిపక్ష సభ్యుడుగా హుందాగా వ్యవహరించాలని హెూంమంత్రి వంగలపూడి అని అన్నారు. జగన్ ఢిల్లీలో ఫొటో ఎగ్జిబిషన్ పెట్టారని అందులో వైసీపీ మిగతా2లో..

### లిక్కర్ స్కామ్ లో... 18 వేల కోట్ల
## కుంభకోణం

లిక్కర్ స్కాంపై అసెంబ్లీలో చంద్రబాబు శ్వేతపత్రం
కారకులను వదిలిపెట్టొద్దు
అసెంబ్లీలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



అమరావతి జూలై24 (నిఘా న్యూస్): ఏపీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కాంపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ నేపథ్యంలో లిక్కర్ అక్రమాలపై సీఐడీ విచారణకు ఆదేశాలు జారీ చేసారు. ఈ క్రమంలో వైసీపీ అధినేత జగన్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు మిగతా2లో..



### ఏపీలో టిడిపి అరాచకాలపై...
## జర్నలిస్టులు గళం విప్పాలి

ఏపిలో అరాచాక పాలనకు నిరసనగా ఢిల్లీలో జగన్ ధర్నా
మద్దతిచ్చిన ఇండియా కూటమి
ధర్నాలో పాల్గొన్న అఖిలేశ్ యాదవ్

న్యూఢిల్లీ జూలై24 (నిఘా న్యూస్): ఏపీలో అరాచకాలు జరుగు తున్నాయంటూ అందుకు నిరసనగా ఢల్లీలోని జంతర్ మంతర్ వద్ద వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం ఆందోళనకు దిగారు. జగన్‌తో ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ధర్నాలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులపై జంతర్ మంతర్ వద్ద ఫోటో ఎగ్జిబిషన్, వీడియో ఎగ్జిబిషన్‌ను కూడా ఏర్పాటు చేశారు. వైసీపీ ఆందోళనకు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ మిగతా2లో..

## కెసిఆర్ పోరాటం రామాయణమంత ఉంది

తెలంగాణ శాసించే స్థాయిలోనే ఉండాలి
యాచిస్తే కేంద్రం పట్టించుకోదు
బడ్జెట్ వివక్షపై జరిగిన చర్చలో కెటిఆర్



హైదరాబాద్ జూలై24 (నిఘా న్యూస్): కేంద్రంపై కేసీఆర్ ప్రభుత్వం చేసిన పోరాటం రాసుకుంటే రామాయణమంతా.. చెప్పుకుంటే భారతమంత అని కేటీఆర్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'దేశ అత్యున్నత సభ పార్లమెంట్. ఏపీ పునర్విభజన చట్టం ఏదైతో ఉన్నదో అందులో రెండురాష్ట్రాలకు హామీ ఇచ్చారు. అటు ఆంధ్రా, ఇటు తెలంగాణకు హామీలు ఇచ్చారు. 35పైగా హామీలు ఇచ్చారు. ఒక రాష్ట్రానికి చేయూతనిచ్చి మరో రాష్ట్రానికి మొండిచేయి చూపడం అన్యాయం. పక్కవారు బాగుపడితే సంతోషపడుతాం. ఆంధ్ర మిగతా2లో..

### పౌరుల ఆస్తి హక్కును
## మింగేసిన జగన్

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దును
ఏకగ్రీవంగా ఆమోదించిన అసెంబ్లీ



అమరావతి జూలై24 (నిఘా న్యూస్): వైసీపీ తీసుకొచ్చిన ల్యాండిట్కెటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ రద్దు ప్రతిపాదనను రెవెన్యూపై మంత్రి అనగాని సత్య ప్రసాద్ సభలో ప్రవేశ పెట్టారు. దీనిపై మాట్లాడిన మంత్రి భూమితో ప్రజలకు ఉండే మిగతా2లో..

## సింగరేణిని ప్రైవేటీకరించం

దేశంలో ఏ బొగ్గు గనిని ప్రైవేటీకరించే ఆలోచన లేదు
లోక్ సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ జూలై24 (నిఘా న్యూస్): సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో స్పష్టం చేసింది. ప్రశ్నోత్తరాల సందర్భంగా సింగరేణి ప్రైవేటీకరణపై పెద్దపల్లి ఎంపీ వంశీ ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి ఈ మేరకు సమాధానం మిగతా2లో..

## విపక్షాలవి దారుణమైన ఆరోపణలు


బడ్జెట్‌లో అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావించడం అసాధ్యం
గతంలో కాంగ్రెస్ బడ్జెట్ ప్రసంగంలో ఇలాగే చేసింది
విపక్షాల విమర్శలపై నిర్మల కౌంటర్



న్యూఢిల్లీ జూలై24 (నిఘా న్యూస్): కేంద్ర బడ్జెట్ విపక్షాపూరితంగా ఉందంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తిప్పికొట్టారు. విపక్షాలు 'దారుణమైన ఆరోపణలు' చేస్తున్నాయని విరుచుకుపడ్డారు. తమ రాష్ట్రాలకు నిధులు, పథకాలు మంజూరు చేయలేదంటూ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని విపక్ష పార్టీలు ఉద్దేశపూర్వకంగా ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. వివక్ష చూపారంటూ కాంగ్రెస్ విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే చేసిన ఆరోపణలపై మిగతా2లో..

### పని ఒత్తిడితో...
### ఆర్టీసీలో మృతి చెందుతున్న
## వారెందరు..?

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ఎప్పుడు
మహాలక్ష్మి పథకంతో కార్మికులకు పెరిగిన భారం
ప్రశ్నోత్తరాల సమయంలో హరీష్ రావు



హైదరాబాద్ జూలై24 (నిఘా న్యూస్): ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం ఎప్పుడు పూర్తి చేస్తారు. అపాయింట్‌మెంట్ డేట్‌ని ఎప్పుడు ప్రకటిస్తారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల్లో క్వశ్చన్ అవర్‌లో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీపై మిగతా2లో..

# కేంద్ర బడ్జెట్... మోడీ జాగీరు కాదు

(మొదటిపేజీ తరువాయి)

జరిగిందని, తెలంగాణపట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందని తీర్మానంలో పేర్కొన్నారు. బడ్జెట్‌ను సవరించి తెలంగాణకు నిధులు ఇవ్వాలని ఈ తీర్మానం ద్వారా కేంద్రాన్ని శాసనసభ కోరింది. ఎన్నోమార్లు ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చామని సిఎం అన్నారు. రాష్ట్రానికి నిధులు తెచ్చేందుకు ఢిల్లీలో దీక్ష చేయాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు చేసిన డిమాండ్‌పై కూడా రేవంత్ స్పందించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేయడానికి సిద్ధమని ప్రకటిస్తామన్నారు. విపక్ష నేతగా కేసీఆర్ వస్తే, ప్రభుత్వాధినేతగా తాను వస్తానని చెప్పారు. రాష్ట్రానికి నిధుల కోసం కేసీఆర్ ముందుకు రావాలన్నారు. వీరీరు తేదీ నిర్ణయించండి మేము దీక్షకు సిద్ధమని ప్రకటించారు. ప్రధానిని ఎన్నో అడిగాం ఒక్కటీ ఇవ్వలేదని భట్టి విక్రమార్క అసంతృప్తి వ్యక్తం చేశారు. మా ప్రతిపాదనలు కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదు. తెలంగాణ దేశంలో భాగం కాదా? ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం వ్యవహరించిం దన్నారు. కేంద్రం తీరుతో రాష్ట్రాలన్నీ ఆలోచనలో పడ్డాయి. తెలంగాణను కేంద్రం గాలికి వదిలేసిందన్నారు.

ఈ క్రమంలో నిరసనలో భాగంగా నెల 27న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఢిల్లీలో జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించడం ద్వారా తొలి నిరసన తెలియ చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందరం ఏకతాటిపై ఉంటే కేంద్రం మెడలు వంచి నిధులు సాధించుకోవటం పెద్ద కష్టం కాదన్నారు. రాష్ట్రాలకు న్యాయంగా దకాల్సిన వాటా దక్కడంలేదు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆఖరు నిముషం వరకు ప్రయత్నం చేశాం. తెలంగాణ హక్కులకు భంగం కలిగించినందుకు, నిధుల కేటాయింపులో జరిగిన అన్యాయానికి నిరసనగా ఈ నెల 27న జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాం అని అసెంబ్లీలో ప్రకటించారు. నీతి ఆయోగ్ సమావేశాన్ని ఇతర సీఎంలు కూడా బరిష్కరించారు. తమిళనాడు సీఎం స్టాలిన్ , కర్ణాటక సీఎం సిద్ధ రామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్‌వీందర్ సింగ్ సుఖు నీతి ఆయోగ్ విరీటింగ్‌కు హాజరు కావడం లేదు. తమ పార్టీ ముఖ్యమంత్రులు ముగ్గురు ఈ సమావేశానికి హాజరు కారని కాంగ్రెస్ ఢిల్లీలో ప్రకటించింది.



బడ్జెట్‌లో కేంద్రం చూపిన వైఖరిపై బెంగాల్, కేరళ ముఖ్యమంత్రులు ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ.. వారు నీతి ఆయోగ్ సమావేశానికి గైర్హాజర్ అయ్యే విషయంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. అంతకుముందు రాష్ట్ర ప్రయోజనాలకోసం అందరం కలిసి పోరాడుదామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రయోజనాల కోసం రాజకీయాలు పక్కన పెట్టి అందరం కలిసి కేంద్రంతో పోరాటం చేద్దామన్నారు. తాము ప్రవేశపెట్టిన చర్చకు ప్రతిపక్షాల నుంచి ఆశించిన మద్దతు లభించకపోవడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరిగినందుకే తమకు బాధగా ఉందని చెప్పారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వాలని, మూసీ ప్రక్షాళనకు నిధులు కావాలని అడిగామని అన్నారు. తాము పెట్టిన చర్చకు విపక్షాల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో మండలిలో ఎ÷%–%లోర్ లీడర్ గా పనిచేశారని, మాజీ మంత్రి కేటీఆర్ సీఎం పై మాట్లాడిన తీరు బాగాలేదని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానానికి బీజేపీ సభ్యులు మద్దతు ఇవ్వాలని కోరారు.

## నేడు తెలంగాణ బడ్జెట్ సమర్పణ

(మొదటిపేజీ తరువాయి)

విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. తర్వాత బడ్జెట్‌పై చర్చ జరగనుంది. మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి బడ్జెట్‌పై చర్చకు సమాధానం ఇచ్చే అవకాశం ఉంది.కాగా, శాసనసభలో బుధవారం తెంగాణకు అన్యాయం' అనే తీర్మానంపై చర్చ జరిగింది. అన్ని పార్టీల నేతలు ఈ తీర్మానంపై తమ అభిప్రాయాలను వెల్లడిరచారు. బీఆర్‌ఎస్ తరఫున పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలో మాట్లాడారు. తీర్మానానికి వ్యతిరేకంగా బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు.

## లిక్కర్ స్కామ్‌లో... 18 వేల కోట్ల కుంభకోణం

(మొదటిపేజీ తరువాయి)

చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. శ్వేతపత్రంలో చెప్పినదానికంటే ఎక్కువ అక్రమాలు జరిగాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ అక్రమాల వల్ల రాష్ట్ర ఖజానాకు 18వేల కోట్ల నష్టం వాటిల్లిందని అన్నారు. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని అన్నారు పవన్ కళ్యాణ్. కేంద్ర బ్జడెట్ లో 15వేల కోట్లు వస్తేనే సంతోషించాం కానీ, 18వేల కోట్లు ఖజానాకు వచ్చి ఉంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేదని అన్నారు. లిక్కర్ స్కాంకు కారకుల్కెన ప్రతి ఒక్కరిని శిక్షించాలని సీఎంను కోరారు. తప్పులు చేసినవారిని వదిలేస్తే మనకు మాట్లాడే నైతిక హక్కు ఉండదని అన్నారు. 20 వేలు లంచం తీసుకుంటున్న సామాన్య ఉద్యోగిని శిక్షించగలుగుతున్న మనం, ఇంత భారీ స్కాంకు పాల్పడ్డవారిని వదిలిపెట్టొద్దని అన్నారు.పెద్దోళ్ళు తప్పు చేస్తే శిక్షలుండవా అని సామాన్యుడు ఫీల్ అవ్వకూడదని అన్నారు.

## సింగరేణిని ప్రైవేటీకరించం

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చారు. దేశంలో ఏ బొగ్గుగనినీ ప్రైవేటుపరం చేసే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని చెప్పారు.ప్రైవేటీకరణ చేయాలంటే 51 శాతం వాటా ఉన్న రాష్ట్ర నిర్ణయమే కీలకని చెప్పారు. సింగరేణి ప్రైవేటీకరణ అంశం రాష్ట్ర ప్రభుత్వ చేతుల్లోనే ఉందని వెల్లడిరచారు. ఒడిశాతో చర్చించి సింగరేణికి ఒక గనిని కేటాయించామని తెలిపారు. సింగరేణికి కేంద్రం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

## పౌరుల ఆస్తి హక్కును మింగేసిన జగన్

(మొదటిపేజీ తరువాయి)

అనుబంధాన్ని దూరం చేసేందుకు నియంత తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని ప్రతిపాదించారు. ఐదేళ్లుగా చేసిన ఎన్నో ప్రభుత్వ భూములు దోచుకున్న వైసీపీ నేతలు, తర్వాత అధికారంలోకి వస్తే ప్రైవేటు భూములుకూడా లాక్కునేందుకు ఈ చట్టం తీసుకొచ్చారని ఆరోపించారు. ఈ బిల్లు మాట్లాడిన సీఎం చంద్రబాబు' ఇది భయంకరమైన చట్టం. ఏమాత్రం ఆలోచించకుండా చట్టాన్ని తీసుకురావడంతో చాలా సమస్యలు వచ్చాయి. ఈ చట్టం అమల్లోకి వచ్చి ఉంటే పౌరుల ఆస్తి హక్కులు మింగేసే వాళ్లు. ఇప్పటికే చాలా వరకు భూ వివాదాలు పెరిగి పోయాయి. నేను కుప్పంలో ఇప్పటి వరకు ఎప్పుడూ చూడని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ ఐదేళ్లలో అంతటి దారుణాలు చేశారు. 22ఏ ప్రకారం ఎవరిద్కెనా భూమిని ప్రభుత్వ భూమిగా మార్చేస్తారు. తర్వాత సెటిల్ మెంట్ చేస్తారు. ఒక వేళ భూ యజమానులు వీళ్ల ఒప్పందాలకు అంగీకరిస్తే దాన్ని ప్రైవేటు భూములుగా మార్చేస్తారు. సెంటిమెంట్‌గా వస్తున్న భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇస్తారు. అలాంటి భూములపై సీఎం ఫొటో వేయడం దుర్మార్గం. ప్రజల్లో ఆవేశం ఉన్నా ఏం చేయలేకపోయారు. భూ సర్వేపేరుతో డబ్బులు ఖర్చు పెట్టి వివాదాలు పెంచారు. వీటన్నింటిపై పూర్తిగా స్టడీ చేసిన తర్వాత నిర్ణయాలు తీసుకుంటాం అన్నారు. అప్పుడు తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దీనిపై నిరసన తెలియజేస్తే కనీసం పునరాలోచిస్తామన్న మాట కూడా మాట్లాడలేదు. ఈ చట్టం వల్ల పౌరుల ఆస్తులు లాగేసే పరిస్థితి ఉంది. భూవివాదంలో 533 సివిల్ కోర్టు అధికారాలను సెక్షన్ 37 నిషేధిస్తుంది. అంటే నేరుగా హైకోర్టుకు వెళ్లాలి. ఎంతమంది వెళ్లగలుగుతారు. ఈ కొత్త చట్టం ప్రకారం ఏ వ్యక్తిన్కెనా ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్‌గా నియమించుకోవచ్చు. అంటే వాళ్ల గుమస్తాలను ఇందులో పెడితే ప్రజల జాతకాలు రాస్తారు. ఎవరైనా ఈ భూమి నాది అని పెడితే ట్రైబ్యునల్‌కు వెళ్లిపోతుంది వివాదం. అంటే వివాదాలు పరిష్కారం చేయాల్సిన ప్రభుత్వం ప్రైవేటు ఆస్తులు లాగేయడానికి చేసిన ప్రయత్నం చేసిదన్నారు. ఈ చట్టంలో ఉన్న కొన్ని సెక్షన్‌లు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయి. ఈ చట్టాన్ని అమలులోకి తీసుకొస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 512 ను రహస్యంగా దాచి పెట్టారు. అందుకే నేను పవన్ అన్ని సభల్లో చెప్పాం. ప్రజలు నమ్మారు. ఈచట్టం అమల్లోకి వస్తే ఆస్తులకు రక్షణ ఉండదనే ప్రజలు నమ్మారు. విదేశాల్లో ఉన్న వారి భూములు ఇక్కడ ఉన్నాయి. వాళ్లు రికార్డులు చెక్ చేసుకోకపోతే, వారి భూములు కూడా ప్రభుత్వ భూమలుగా మారిపోతాయి. అందుకే మేము ఇచ్చిన హామీ మేరకు మొదటి ఐదు సంతకాల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై పెట్టాం. ఇప్పుడు సభల్లో ఆమోదించుకున్నాం అని చంద్రబాబు సభలో తెలియజేశారు.

# ఏపీలో టిడిపి అరాచకాలపై... జర్నలిస్టులు గళం విప్పాలి

(మొదటిపేజీ తరువాయి)

మద్దతు తెలిపారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అలాగే శివసేన (ఉద్ధవ్ థాకరే గ్రూప్) ఎంపీ సంజయ్ రౌత్ కూడా వైసీపీ ధర్నాకు మద్దతు పలికారు. సాయంత్రం ధర్నా ముగించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో వైసీపీ ఆందోళనకు హాజరైన ప్రతి ఒక్కరికి జగన్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే హాజరు కాకపోయినా మద్దతు తెలిపిన వాళ్లందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. జంతర్ మంతర్‌లో జరుగుతున్న వైసీపీ ఆందోళనకు ఇక్కడికి వచ్చి మద్దతు తెలపడమే కాకుండా రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవాలను చూసి సంఘీభావం తెలిపిన పార్టీల నేతలకు కృతజ్ఞతలు అని చెప్పారు. ధర్నాలో భాగంగా ఏపీ సర్కార్‌పై జగన్ విరుచుకు పడ్డారు. ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాదాపు 30 వరకు హత్యలు జరిగాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న హేయమైన పనులపై జర్నలిస్టులు



ఇకన్కెనా గళం విప్పాలని వైసీపీ అధినేత జగన్ పేర్కొన్నారు.

కాగా గత రాత్రే ఢిల్లీకి చేరుకున్న జగన్ జంతర్‌మంతర్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్నారు. అలాగే మరో మూడు రోజుల పాటు ఢిల్లీలోనే వైసీపీ అధినేత ఉండనున్నారు. ఇప్పటికే రాష్ట్రపతి, ప్రధానమంత్రి, పలువురు కేంద్రమంత్రుల అపాయింట్‌మెంట్‌లను జగన్ కోరారు. వీరిని కలిసి రాష్ట్రంలో జరగుతున్న హింసాత్మక ఘటనలను కేంద్ర పెద్దలకు వివరించాలని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.జగన్ ధర్నాకు జాతీయ స్థాయిలో మద్దతు లభించింది. ఇండియా కూటమిలోని పలు పార్టీల నేతలు ఈ దాడులను ఖండిరచి జగన్ కు మద్దతు తెలిపారు. వైసీపీ నిరసనకు జాతీయ స్థాయిలో 8 రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. సమాజ్‌వాదీ, ఐయూఎంఎల్, అన్నాడీఎంకే, శివసేన టీఎంసీ, జార్ఖండ్ ముక్తిమోర్చా, వీసీకే, ఆప్ పార్టీల నాయకులు జగన్ కు మద్దతు తెలిపారు. వైసీపీకి మద్దతు తెలిపిన వారిలో సమాజ్వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, ఉద్ధవ్ శివసేన నుండి ప్రియాంక చతుర్వేది, తృణమూల్ కాంగ్రెస్ నుండి నదీముల్ హాక్, అన్నా డీఎంకే నుండి తంబీ దురై వంటి కీలక నేతలు ఉన్నారు. వైసీపీ నేతలపై దాడులను తీవ్రంగా ఖండిరచిన నేతలు విపక్షాలపై దాడులు, అరాచకాలు సాంప్రదాయం కాదని హితవు పలికారు.

# విపక్షాలవి దారుణమైన ఆరోపణలు

(మొదటిపేజీ తరువాయి)

నిర్మలా సీతారామన్ రాజ్యసభలో బుధవారం నాడు మాట్లాడుతూ, విపక్షాలు మరీ ముఖ్యంగా మల్లికార్జున్ ఖర్గే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అన్నారు. చాలా రాష్ట్రాలు పేర్లు మంత్రి ప్రస్తావించ లేదని, కేవలం రెండు రాష్ట్రాల పేర్లే ప్రస్తావించానని ఖర్గే అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ చాలాకాలం ఈ దేశాన్ని పాలించింది. చాలా బడ్జెట్‌లు కూడా ప్రవేశ పెట్టింది. ప్రతి బడ్జెట్‌లోనూ దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావించే అవకాశం రాదనే విషయం ఆ పార్టీకి బాగా తెలుసు' అని నిర్మలా సీతారామన్ వివరించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 1న ఓట్ ఆన్ అకౌంట్ సమర్పించగా, ఈ ఏడాది మొత్తానికి మంగళవారం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టామని, ప్రసంగంలో ఎక్కువ రాష్ట్రాల పేర్లు ప్రస్తావించ లేదని సీతారామన్ చెప్పారు. మోదీ సారథ్యంలోని కేంద్ర మంత్రివర్గం వర్దన్‌లో ఒక నౌకాశ్రయం ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, కానీ మంగళవారం నాటి బడ్జెట్ లో మహారాష్ట్ర ప్రస్తావించలేదని అన్నారు. దాని అర్థం మహారాష్ట్రను నిర్లక్ష్యం చేసినట్టా అని ప్రశ్నించారు. తన ప్రసంగంలో ఎక్కువ రాష్ట్రాల పేర్లు, మేజర్ ప్రాజెక్టుల పేర్లు ప్రస్తావనకు రానంత మాత్రాన భారత ప్రభుత్వ స్కీమ్‌లు, పథకాలు వాటికి వర్తించవని అర్థమా వరల్డ్ బ్యాంకు, ఏడీబీ, ఏఐబీ వంటి సంస్థల నుంచి పొందిన ఎయిడెడ్ అసిస్టెన్స్ ఆ రాష్ట్రాలకు వెళ్లవని అర్థమా అని ప్రశ్నించారు. బడ్జెట్ ప్రసంగంలో దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లు చోటు చేసుకోవడమనే అశంపై కాంగ్రెస్ పార్టీకి నిర్మలా సీతారామన్ సవాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన బడ్జెట్ ప్రసంగాల్లో అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావించిన సందర్భం ఒక్కట్కెనా ఉందా అని మంత్రి ప్రశ్నించారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో పలు రాష్ట్రాల పట్ల వివక్ష చూపించారంటూ 'ఇండియా' కూటమి ఎంపీలు పార్లమెంటు ఆవరణలో బుధవారం నిరసనకు దిగారు. కుర్చీని కాపాడుకునే బడ్జెట్, విపక్షాపూరిత బడ్జెట్‌అంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. విపక్ష నేతలు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ సోనియాగాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, టీఎంపీ ఎంపీ డోలాసేన్ తదితరులు ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు.

# కెసిఆర్ పోరాటం రామాయణమంత ఉంది

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రానికి డబ్బులు ఇచ్చారు సంతోషం. మనకు ఇవ్వలేదనే తెలంగాణలోని ప్రతిబిడ్డలో ఉన్నది. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇంత చిన్నచూపా అనే బాధ తప్పకుండా ఉన్నది. తెలంగాణ హక్కులను ఎవరు హరించినా ఎవరు ఇబ్బంది పెట్టినా తెలంగాణ ప్రయోజనాల విషయంలో వారి మెడలు వంచే బాధ్యత తెలంగాణ కోసమే పుట్టిన పార్టీగా తెలంగాణ గడ్డపై పుట్టిన పార్టీగా బీఆర్‌ఎస్‌దేననే మాట గుర్తు చేస్తున్నాను. కేసీఆర్ పోరాట పటిమ చేసిన కార్యక్రమాలు చెప్పాల్సి వస్తే పదేళ్లు కేంద్రంపై చేసిన ప్రయత్నాలు చెప్పాల్సి వస్తే రాసుకుంటే రామాయణమంతా.. చెప్పుకంటే భారతమంతా అంత కథ ఉన్నది.

కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ విషయంలో నిరసన తెలిపాం. ఈ సందర్భంగా ప్రసంగానికి భట్టి విక్రమార్క అడ్డు తగిలారు. దీనికి స్పందిస్తూ వివక్ష ఇవాల్సింది కాదు పదేళ్లది' అన్నారు. పెండిరగ్ సమస్యలను పరిష్కరించాలన్నా లెక్కలేదు. ఓబీసీ గణన కావాలని స్టేట్ అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాం. ఆఖరికి కేంద్రం రైతుచట్టాలు రైతులకు వ్యతిరేకంగా చేస్తే పార్లమెంట్‌లో నిరసన తెలిపాం. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే వీరీకెందుకు ఇబ్బంది ఏం చెప్పాలో పంపండి. మాట్లాడుతాం. ఏం మాట్లాడాలో వీరీరే చెబుతారా ఇది టూమచ్. నేను సీనియర్ సభ్యుడిని. ఐదుసార్లు గెలిచివచ్చాను. ఏం మాట్లాడాలో తెలుసు. హౌస్‌లో ఎలా ఉండాలో తెలుసు. ఈ రకంగా డిక్టేట్ చేయడం సరికాదు. మేం మొదటి చెప్పేది అదే. ప్రొఫెసర్ జయశంకర్ ఎప్పుడూ చెప్పేవారు. యాచిస్తే రాదు తెలంగాణ..



శాసిస్తే తెలంగాణ వస్తది చెప్పేవారు. ఇప్పుడు కూడా అదే చెబుతున్నాం. శాసించే స్థితిలో తెలంగాణ ఉండాలి. ఆనాడు సహకారం అందించినా,.. సమరం సాగించినా తెలంగాణ ప్రయోజనాలకే. ఏ రకమైన లాలూచి.. వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజీపడలేదు. ఏడుమండలాలు గుంజుకున్నప్పుడు నిరసించింది మేమే.. నిరసన తెలిపింది మేమే.

హైకోర్టు విభజన కూడా పోరాటాలతోనే సాధించాం. కృష్ణా జలాల విషయంలో ట్రిబ్యునల్ తేల్చాలని రెఫర్ చేయాలంటే పదేళ్ల వెంటపడితే చివరకు కేసీఆర్ గట్టిగా నిలదీస్తే మొన్న ట్రిబ్యునల్‌కు రెఫర్ చేశారు. మేం సాధించిన అతిపెద్ద విజయం. అందుకే శాసించి సాధించుకోవాలి తప్ప యాచిస్తే కేంద్రం లొంగదు అన్నారు.

## ఢిల్లీలో తుగ్లక్ రెడ్డి ధర్నా



(మొదటిపేజీ తరువాయి)

హయాంలో జరిగినవి ఉన్నాయేమో చూసుకోవాలన్నారు. వైసీపీ హయాంలో జరిగిన ఘటనలు ఢిల్లీలో ఫొటో ఎగ్జిబిషన్ పెట్టాలి కదా జగన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్లలో తమరు చేసిన ఘటనలు ఎగ్జిబిషన్ పెడితే ఢిల్లీ సగం సరిపోదంటూ హోంమంత్రి అనిత విమర్శలు గుప్పించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వైసీపీ శ్రేణులపై జరుగుతున్న దాడులకు నిరసనగా వైసీపీ అధినేత జగన్ ఢిల్లీలో ధర్నా చేపట్టిన సంగతి తెలిసిందే. వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో కలిసి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాతో పాటు దాడులకు సంబంధించిన ఫోటోలు, వీడియోలతో ఫోటో గ్యాలరీ కూడా ప్రదర్శించారు.

## నేను రేవంత్‌లా... సోనియాకు బానిసను కాను




(మొదటిపేజీ తరువాయి)

ప్రధాని శంకుస్థాపన చేశారు. గిరిజన వర్సిటీ కోసం కేంద్రం నిధులు మంజూరు చేసింది. జీఎస్టీ పరిహారం కింద రూ.7వేల కోట్లు అందజేశాం. జాతీయ రహదారుల కోసం రూ.1.10లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఇప్పటికే రూ.వేల కోట్లతో రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ కోసం రూ.700 కోట్లకుపైగా ఖర్చు చేస్తున్నాం. సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం రూ.1,248 కోట్లు కేటాయించింది'అని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌పై రేవంత్ వ్యాఖ్యలను ఆయన ఖండిరచారు. తాను ఎంపీ పదవిలో ఉండాలనేది సికింద్రాబాద్ ప్రజల నిర్ణయమని, తాను పదవిలో ఉండాలా లేదా అనేది తెలంగాణ ప్రజలు నిర్ణయిస్తారన్నారు. రేవంత్ రెడ్డి తనకు పదవి ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. తన చివరి శ్వాస వరకు కమలం జెండా పట్టుకుంటానని.. బీజేపీలోనే ఉంటానని స్పష్టం చేశారు. తాను ఎవరికీ బానిసను కాదని.. వ్యక్తుల కోసం తాను రాజకీయం చేయడం లేదన్నారు. పార్టీకి, పార్టీ సిద్ధాంతానికి మాత్రమే తాను బానిసనని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రేవంత్‌లా తాను సోనియాగాంధీ బానిసను కాదని.. చివరి వరకు బీజేపీ జెండానే పట్టుకుంటానని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన బ్జడెట్.. కుర్చీ బచావో బ్జడెట్ అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి స్పందించారు. కుర్చీ బచావో అనేది కాంగ్రెస్ న్కెజమని కుర్చీని కాపాడుకోవడం కోసం రాజకీయాలు చేసే పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. రేవంత్ తనకు సుద్దులు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి

ఎన్నో విధాలా సాయం చేస్తోందని భవిష్యత్తులోనూ సాయం కొనసాగుతుందన్నారు. కనీస అవగాహన లేకుండా బడ్జెట్‌లో తెలంగాణకు ఏమి లేదంటే కేంద్రప్రభుత్వాన్ని తిట్టడం సరికాదన్నారు. కేంద్రాన్ని తిట్టడానికి అసెంబ్లీని కేంద్రంగా చేసుకున్నారని ఆరోపించారు. బడ్జెట్‌కు వ్యతిరేకంగా ధర్నా చేస్తామని చెప్పడానికి రేవంత్‌కు నోరు ఎలా వచ్చిందని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. సీఎం రేవంత్ ఢిల్లీకి రాగానే చెక్కులు రాసిస్తారా అన్నారు. దీక్ష చేసినంత మాత్రాన తెలంగాణకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. తెలంగాణలో సైనిక్ స్కూల్ రాకపోవడానికి కారణం ఎవరో రేవంత్ రెడ్డినే చెప్పాలన్నారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ గురించి అడుగుతున్నారని.. అక్కడ ఐరన్ ఓర్ సరిగ్గాలేదన్నారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ ఎందుకు పెట్టలేదో కేసీఆర్‌ను ఎప్పుడ్కెనా అడిగారా అంటూ ప్రశ్నించారు. ప్రధాని మోదీ భూముల వ్యాపారం చేయడం లేదని కిషన్ రెడ్డి తెలిపారు.

## ఆగస్ట్ 2వరకు... అసెంబ్లీ సమావేశాలు



**హైదరాబాద్ జూలై24 (నిఘా న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఆగస్టు 2 వరకు కొనసాగనున్నాయి. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ముందుగా 31 వరకే జరపాలనుకున్నా, అనేక అంశాలు చర్చించాల్సి ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. గురువారం అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈనెల 26న అసెంబ్లీకి సెలవు, 27న బడ్జెట్ పద్దుపై చర్చ జరగనుంది. 28న ఆదివారం సెలవు ఉంటుంది. 29, 30 తేదీల్లో వివిధ బిల్లులు ప్రవేశపెట్టనున్నారు. 31న ద్రవ్యవినిమయ బిల్లు సభ ముందుకు తీసుకురానున్నారు. ఆగస్టు 1, 2 తేదీల్లో వివిధ బిల్లులు ప్రవేశపెట్టనున్నారు.

# పని ఒత్తిడితో... ఆర్టీసీలో మృతి చెందుతున్న వారెందరు..?

(మొదటిపేజీ తరువాయి)

అడిగిన ప్రశ్నలకు మంత్రి ఇచ్చిన సమాధానాలు ఒకరకంగా చెప్పాలంటే బాధ్యతా రహితంగా, తప్పుదోవ పట్టించేలా ఉన్నాయన్నారు. జాప్యం జరగడానికి గల కారణాలు ఏంటీ అన్నప్పుడు లేదండీ అన్నారని తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ 'ప్రభుత్వం వచ్చి ఎనిమిదో నెల జరుగుతున్నది. ఇంకా జాప్యం జరుగలేదని చెప్పారు. ఎప్పటిలోగా ఈ ప్రతిపాదనలు అమలు చేసి నియమితరోజు ప్రకటించడం అవుతుందా అంటే పరిశీలనలో ఉందని మంత్రి చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టో పేజీ నెంబర్ 28లో ఐటెమ్ నంబర్ 14లో టీఎస్ ఆర్టీసీ సిబ్బంది సంక్షేమం అని పెట్టారు. ఇందులో ఆర్టీసీ కార్మికులను, ప్రభుత్వ విలీన ప్రక్రియ పూర్తి చేసి రెండు పీఆర్సీల బకాయిలను వెంటనే చెల్లిస్తాం అని చెప్పారు. ఎనిమిది నెలల సమయం సరిపోదా అంటూ ప్రశ్నించారు. వచ్చే పీఆర్సీ పరిధిలోకి ఆర్టీసీ కార్మికులను చేరుస్తాం. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని వసతులు, సదుపాయాలు కల్పిస్తాం. ఆర్టీసీ బస్సులను ఆధునికకీరించి విస్తరిస్తాం. అధునాతమైన సౌకర్యాలతో కొత్త సర్వీసులను ప్రారంభిస్తాం. ఆర్టీసీ యూనియన్ పునరుద్ధరణకు అనుమతిస్తాం' అని మేనిఫెస్టోలో చెప్పారు. విషయాల్లోకి వెళ్లకుండా మంత్రిని సూటిగా ప్రశ్నించ దలచుకున్నాను. మంత్రి ఎప్పటిలోగా అపాయింటెడ్ డే ప్రకటిస్తారు. ఏ రోజు నుంచి ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారు. పరిశీలనలో ఉంది చూస్తాం చేస్తామని కాలయాపన చేయడం కాదు. ఖచ్చితమైన తేదీని ఈ సభ ద్వారా ఆర్టీసీ కార్మికులకు చెప్పాలని మంత్రిని కోరుతున్న. యూనియన్ పునరుద్ధరిస్తామని వీరీరు హామీ ఇచ్చారు. యూనియన్ పునరుద్ధరణ ఎప్పటిలోగా చేస్తారు. మాకున్న సమాచారం ఏందంటే ప్రభుత్వం నుంచి యూనియన్‌ను పునరుద్ధరించేది లేదని ఉత్తర్వులు ఇచ్చినట్లుగా మా దృష్టికి వచ్చింది. ఉత్తర్వులు ఇచ్చారా లేదా, ఇవ్వకపోతే ఎప్పటిలోగా యూనియన్‌ను పునరుద్ధరిస్తారు' అంటూ నిలదీశారు. ఆర్టీసీలో చనిపోయిన కార్మికులకు గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో పిల్లలకు పర్మినెంట్ ఉద్యోగం ఇచ్చేవాళ్లం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ పర్మినెంట్ ఉద్యోగం అనే నిబంధన తీసివేసి మరో స్కీమ్‌ను పెట్టి కేవలం రూ.15వేల జీతం ఇచ్చి మూడేళ్లు పని చేస్తే అప్పుడు పర్మినెంట్ చేస్తామని చనిపోయిన కార్మికులకు వీరీ ప్రభుత్వం అన్యాయం చేసినమాట వాస్తవమా ఇది ఎందుకు తెచ్చారు గత ప్రభుత్వంలాగా చనిపోయిన కార్మికుల పిల్లలకు వెంటనే రెగ్యులర్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి, మంత్రి నెక్లస్ రోడ్‌లో మా ప్రభుత్వం ఆర్డర్ ఇచ్చిన బస్సులు వస్తే జెండా ఊపారు సంతోషం. ప్రభుత్వం నిరంతర ప్రక్రియ. అయితే, జెండా ఊపిన సందర్భంగా కార్మికులకు రూ.300కోట్ల చెక్కును సీఎం చూపించారు. ఇగో కార్మికులకు పీఆర్సీ బకాయిలు విడుదల చేస్తామని చెక్కు చూపారు. పాపం మంత్రి సీఎం వెళ్లిపోయాక డమ్మీరీ చెక్కులు కార్మికులు ఇచ్చి ఫొటోలు దిగారు. ఈ చెక్కులు ఫిబ్రవరి 10, 2024 రోజున ఇచ్చారు. మనం ఇవాళ జూల్కె నెలలో ఉన్నాం. దాదాపు ఐదు నెలల్కెనా నెక్లేస్‌రోడ్ నుంచి ఆ చెక్కు బస్ భవన్‌కు చేరలేదు. ఆ చెక్కు ఎప్పుడు చేరుతుంది ఎప్పుడు ఇస్తరు చెప్పాలని కోరుతున్నా నన్నారు. ఆర్టీసీలో ఉద్యోగులపై పనిభారం మోపుతున్నారని కొత్త ఉద్యోగులను ఎప్పుడు నియమిస్తారని మంత్రి హరీశ్‌రావు శాసనసభలో ప్రశించారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడుతూ 'మహాలక్ష్మి పథకం తెచ్చారు సంతోషం. అభినందిస్తున్నాం. ఈ పథకానికి నెలనెలా బిల్లులు విడుదల చేయని మాట వాస్తవమా. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి ఇవ్వాల్సిన నిధులు ఎన్ని ఇప్పటి వరకు ఇచ్చినవి ఎన్ని, ఇవ్వకపోవడం వల్ల కార్మికుల పీఎఫ్, సీసీఎస్ డబ్బులు మళ్లించి కార్మికులకు జీతాలు ఇచ్చిన మాట వాస్తవమా ఆ నిధులు ఎప్పటిలోగా ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. మధ్యలో హరీశ్‌రావు మాట్లాడుతుండగా మంత్రి శ్రీధర్‌బాబు ప్రసంగానికి అడ్డు తగిలారు. క్వశ్చన్ అవర్‌లో ప్రసంగాలు ఇస్తున్నారన్నారు అన్నారు. దీనికి హరీశ్‌రావు స్పందిస్తూ సూటిగా మంత్రికి ప్రశ్నలు వేశానన్నారు. ఆర్టీసీకి సంబంధం విషయాలు,రాజకీయాల జోలికి వెళ్లలేదని స్పష్టం చేశారు.



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అసెంబ్లీలోని ఛాంబర్ లో కేటీఆర్ ని కలిసిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ కేటిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

*-కుత్బుల్లాపూర్, జూలై 24 (నిఘా న్యూస్):*

## ఉమ్రా యాత్రికులను సన్మానించిన మాజీ మంత్రి



**వనపర్తి, జులై 24 (నిఘా న్యూస్):** పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ హన్నాన్ నూర్జహా దంపతులు, కూతురు షహనాజ్ లు పవిత్ర ఉమ్రా యాత్రకు వెళు తున్న సందర్భంగా బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శాలువా, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర ఉమ్రా యాత్రకు విజయవంతంగా వెళ్లి క్షేమంగా తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రాంత ప్రజలు క్షేమంగా ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన వారిని కోరారు. అనంతరం గ్రామస్తులతో కలిసి ఆయన సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జోహెబ్, జమీల్ చిట్యాల రాము వజ్రాల రమేష్, సురేష్ ఉన్నారు.

## చిలుకా నగర్ లో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చిలుకానగర్, జూలై 24 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజు సంబరాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కేటీఆర్ ఐటీ మంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రానికి, యువతకు ఉద్యోగాలను కల్పిస్తూ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. తెలంగాణ యోగక్షేమాల్ని కాంక్షించే కేటీఆర్ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఇందిరా నగర్ లో కార్పొరేటర్ పర్యటన



**రామంతాపూర్, జూలై 24 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్‌లో కార్పొరేటర్ బండారు శ్రీవాణి అధికారులతో కలిసి పర్యటించారు. ఇందిరా నగర్ మెట్ల గల్లీలో సివరేజ్ సమస్య పరిష్కారం కోసం జలమండలి డిజిఎం రజనీకాంత్ రెడ్డి, సూపర్వైసర్ కిషన్ తో కలసి ఇంద్రనగర్ లో పర్యటించి ప్రజలను సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వాగత్ గ్రాండ్, లేక్ వ్యూ బార్ అండ్ రెస్టారెంట్ నుంచి వస్తున్న వ్యర్థాలను బార్ సిబందిని పిలిపించి వెంటనే సిల్ట్ ఛాంబర్ ఏర్పాటు చేసుకోవాలని లేని యెడల వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే మెట్ల నుండి శేఖర్ బస్తీ వరకు కొత్త లైన్ వేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూస సత్తయ్య, ఆదినారాయణ, వెధవతి, రాపోలు రాములు తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**హబ్సిగూడ, జూలై 24 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా బుధవారం ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కేటీఆర్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరై కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేటీఆర్ జన్మదిన వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, మహిళ నాయకురాలు, డివిజన్ ప్రెసిడెంట్లు, మాజీ ప్రెసిడెంట్, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అసెంబ్లీ నుండి తప్పించు కోవడానికే ఢిల్లీలో దీక్షలు

### తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డివారి గురవారెడ్డి



**శ్రీకాళహస్తి, జూలై 24 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డివారి గురవారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు మాజీ ముఖ్యమంత్రి, గత ప్రభుత్వం చేసిన అవినీతి అరాచకాలకు ప్రజలు బుద్ధి చెప్పే విధంగా 11 సీట్లు ఇచ్చి వ్యతిరేకతను చూపించిన ,అదేమీ లెక్కచేయకుండా నేడు సుపరిపాలన అందజేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరసన చేపట్టడం సమంజసం కాదని ఆయన హితువు పలికారు. ఆంధ్రప్రదేశ్లో ఇప్పటికే 36, మంది మృతి చెందారని ఆరోపణలు చేస్తూ, ఆంధ్రప్రదేశ్ లో శాంతిభద్రతలు లేవంటూ ఆయన ఢిల్లీలో నిరసన చేపట్టడం హాస్యస్పదంగా ఉందన్నారు. ఢిల్లీలో నేషనల్ మీడియా చనిపోయిన 36 మంది పేర్లు చెప్పమని వైయస్ జగన్మోహన్ రెడ్డిని అడిగితే మృతి చెందిన వారి పేర్లు చెప్పమని అడిగితే, పేర్లు చెప్పకుండా తప్పించుకున్న వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎదవ చేశారు. నేడు అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంటే ఆ సమావేశాలను ఎగ్గొట్టి, కోర్టు కేసులను తప్పించుకోడానికి మాత్రమే నేరు ఢిల్లీలో నిరసన చేపడుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు, ఎన్డీఏ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధిగా ,ఆంధ్రప్రదేశ్ రాజధానికి పునర్నిర్మాణం అభివృద్ధికై 15 వేల కోట్లు కేంద్ర బడ్జెట్లో కేటాయించుకొని రాష్ట్రానికితీసుకొని రావడం చంద్రబాబు నాయుడు సుపరిపరిపాలనకు నిదర్శనమని, నేడు ప్రజల సంక్షేమర్థ్యం ప్రజా పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వం బురద చెల్లడానికే నేడు ఢిల్లీలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరసన దీక్ష చేపడుతున్నారని, గత ప్రభుత్వంలో ప్రజా కంటకంగా పరిపాలన చేసిన జగన్మోహన్ రెడ్డికి, ఢిల్లీలో నిరసన దీక్ష చేపట్టే అర్హత లేదని వెంటనే నిరసన విరమించాలని ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులు తరపున ఆయన డిమాండ్ చేశారు.

# కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం

### తెలంగాణకు అన్యాయం జరిగిందని నిరసన



**గార్ల, జులై 24 (నిఘా న్యూస్):** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణా కు మరోసారి మొండి చేయి చూపారని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ పేర్కొన్నారు. కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి చూపడాన్ని నిరసిస్తూ బుదవారం సిపిఐ మండల కమిటీ ఆద్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్ లో కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేసారు అనంతరం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి నుండి తెలంగాణ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. గత పార్లమెంటు ఎన్నికలలో మెజారిటీ ప్రజలు తిరస్కరించిన బలహీన ప్రధానమంత్రి అయిన మోడీ ఏపీ, బీహార్ సీఎం లకు భయపడి అధిక నిధులు కేటాయించారని అన్నారు. పార్లమెంటు ఉన్నది పార్టీల కోసం కాదు దేశం అన్న ప్రధాన మంత్రి తన కుర్చీని కాపాడుకునేందుకు బీహార్, ఏపీ రాష్ట్రాలకే అధిక నిధులు కేటాయించారని, మోడీ దేశానికి ప్రధాన మంత్రా, బీహార్, ఏపీ రాష్ట్రాలకా అని ప్రశ్నించారు. పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి చూపినందుకు, విభజన హామీల సందర్భంగా ఇచ్చిన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, అధిక నిధులు రాబట్టడంలో విఫలమై నందుకు వెంటనే కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో అన్ని ప్రాంతాలను, రాష్ట్రాలను సమానంగా, సమపాళ్లలో చూడాల్సిన పెద్దన్న పాత్ర పోషించాల్సిన దేశ ప్రధాని, ఆర్థిక మంత్రి కొన్ని రాష్ట్రాలకే నిధులు కేటాయించి, తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను పూర్తిగా వదిలేయడాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జంపాల వెంకన్న,పోతుల నరసింహ రావు, లావుడ్య భీముడు, మాగం లోకేష్, శివ,నగేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించిన వారిని.. తక్షణమే అరెస్టు చేయాలి

### దళిత ప్రజా సంఘాల నాయకుల డిమాండ్



**హన్మకొండ, జూలై 24 (నిఘా న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బొల్లంపల్లి కాంతారావు అలియాస్ రాజును ఈనెల 8న అదే గ్రామానికి చెందిన సిరికొండ గోపాలు కుటుంబ సభ్యులు కులం పేరుతో దూషించి మానసిక వేదనకు గురి చేయడం జరిగిందని అదే విషయంపై సదరు వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు ధర్నా రాస్తారోకోను కూడా నిర్వహించడం జరిగిందని అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిందితులపై అట్రాసిటీ కేసు,అరెస్టు విషయంలో చేస్తున్న ఆలస్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ దళిత ప్రజా సంఘాల నాయకులు బుధవారం నాడు హన్మకొండలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగిందని చట్టాన్ని పక్కదారి పట్టించేవిధంగా నిందితులు కాలయాపన చేయడం, పోలీసు యంత్రాంగం అట్రాసిటీ కేసు నమోదైన వ్యక్తిని అరెస్టు చేయక పోవడం బాధకరమన్నారు. తక్షణమే సంబంధిత వ్యక్తులను అరెస్టు చేసి చర్యలు తీసుకోనట్లయితే దళిత ప్రజా సంఘాలు ఉమ్మడిగా ఉద్యమ కార్యచరణ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అజ్మీర వెంకట్, సీనియర్ దళిత నాయకులు గజ్జెల రమేష్, నమిండ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక భవనాల నిర్మాణాలపై హామీని నెరవేర్చాలి

- **ఉప్పల్ భగాయత్ లేఅవుట్ ను జిహెచ్ఎంసికి, హెచ్ఎండిఏ అప్పగింత పై డీసీతో అసోసియేషన్ ప్రతినిధుల చర్చలు**



**ఉప్పల్, జూలై 24 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్ లేఔట్ ను హెచ్ఎండిఏ అధికారులు జిహెచ్ఎంసికి స్వాధీనం చేసే ప్రక్రియ నేపథ్యంలో అసోసియేషన్ సభ్యులు ఉప్పల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులును కలిసి సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు హెచ్ఎండిఏ లేఔట్‌లో రైతులకు ప్లాట్లు కేటాయించే సమయంలో కొన్ని సామాజిక అవసరాల కోసం కొన్ని ప్లాట్లను కేటాయించారని వివరించారు. గతంలో హెచ్ఎండిఏ ఇచ్చిన హామీల గురించి జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు కి వివరించారు. హెచ్ఎండిఏ వారు లేఔట్ లో రైతులకు ప్లాట్లు కేటాయించే సమయంలో కొన్ని సామాజిక అవసరాల కోసం కొన్ని ప్లాట్లను కేటాయించి నిర్మాణాలు చేపడతామని హామీ ఇచ్చి ప్లాట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. లేఔట్ చేసే సమయంలో 2500 గజాల విస్తీర్ణంలో అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని, ఐదు ఎకరాల విస్తీర్ణంలో స్మశాన వాటిక ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా 8 ఎకరాల పార్కు స్థలంలో ఇండోర్ స్టేడియం నిర్మిస్తామని, స్విమ్మింగ్ పూల్, క్లబ్ హౌస్, ఓపెన్ జిమ్, వీటితోపాటు రైతు బజార్ కి కొంత స్థలం కేటాయించి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు పట్టించుకోలేదని తెలియజేశారు. గతంలో హెచ్ఎండిఏ కమిషనర్ ని కలిసి కూడా ఇవే సమస్యలు, అలాగే సౌకర్యాల, గురించి అసోసియేషన్ సభ్యులు ప్రస్తావించగా వారు హెచ్ఎండిఏ అధికారులతో చర్చించి, ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. ఈ సందర్భంగా అన్ని సమస్యలు తెలుసుకున్న డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ త్వరలో హెచ్ఎండిఏ వారు జిహెచ్ఎంసి అధికారులతో విస్తృత సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఆ సమావేశానికి అసోసియేషన్ సభ్యులను కూడా ఆహ్వానిస్తామని అక్కడ సమస్యలకు పరిష్కార మార్గం దొరుకుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి మేకల శివారెడ్డి దుబ్బ నరసింహారెడ్డి మేకల హనుమంత్ రెడ్డి సల్లా రాజి రెడ్డి గోనె అర్జున్ రెడ్డి సల్ల వీరా రెడ్డి షామీర్పేట్ ధర్మారెడ్డి, ఒక్కంటి శ్రీనివాస్ రావు, పిసాటి అంజిరెడ్డి, పిల్లి నాగరాజు, బంగ్లా శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నాగేష్, కాయ హనుమంత్, రంగ భాస్కర్, శివ, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**మేడ్చల్, జులై 24 (నిఘా న్యూస్):** ఆపదలో ఉండి, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగ పడుతుందని మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ తుడుం గణేష్ అన్నారు. బుధవారం మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డుకు చెందిన కోటగిరి పుష్పలత 18వేల 500, టి.లక్ష్మి 45 వేల చెక్కులను మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని కౌన్సిలర్ తుడుం గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఆపదలో ఉండి, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగ పడుతుందని చెప్పారు.



తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీషను కలిసి పుష్పగుచ్చం అందజేసి తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ నారప్పరెడ్డి మౌర్య. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ గా బాధ్యతలు చేపట్టి అనంతరం తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీషని బుధవారం తాత నగర్ లోని వైష్ణవి హాస్పిటల్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.
మేయర్ డాక్టర్ శిరీష సాధార స్వాగతం పలికారు.

*-శ్రీకాళహస్తి, జూలై 24 (నిఘా న్యూస్):*

## సన్న చిన్న కారు రైతుల రుణమాఫీ చేయాలి




**గార్ల, జులై 24 (నిఘా న్యూస్):** ఎటువంటి షరతులు లేకుండా తెలంగాణ సన్న చిన్న కారు రైతులని రుణమాఫీ విముక్తుల్ని చేసి వెంటనే రైతు భరోసా పంట సాయం అందించాలని సిపిఎం గార్ల మండల కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల గిరి ప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే వర్షాలు సకాలంలో కురవక పోరాటం కారణంగా రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఎటువంటి పంటలు వేయాలో అర్థం కాని అయోమయంలో స్థితిలో ఉన్నారని కొంతమంది రైతులు వేసిన పత్తి పంట మొలకెత్తక మరల రెండవసారి పత్తి విత్తనములు కొని వేయడం జరిగిందని దానివల్ల రైతులకు ఖర్చు పెరిగి పోవటం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఎటువంటి షరతులు లేకుండా రైతు భరోసా పెట్టుబడి సాయం కింద రుణాలను మంజూరు చేసి రైతులను అన్ని విధాలుగా ఆదుకొని బిఆర్ఎస్ కంటే భిన్నంగా వ్యవహరించాలని కోరారు.

## శిశువులకు టీకాలు తప్పనిసరి

### టీబీ నోడల్ పర్సన్ జయప్రకాష్



**రాజోలి, జూలై 24 (నిఘా న్యూస్):** గర్భిణీ స్త్రీలకు, శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ పర్సన్ జయప్రకాష్ చెప్పారు. బుధవారం ఆయన రాజోలి మండల కేంద్రంలోని ఆరోగ్య ఉపకేంద్రం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్త గర్భిణీ స్త్రీలను శిశువులను టీకా కేంద్రానికి తరలించి టీకాలు ఇప్పించాలని ఆయన అన్నారు. వ్యాధి నిరోధక టీకాలు టీకాలు తీసుకున్న వారికి రెండవ డోస్ ఎప్పుడు, ఎక్కడ వేయించుకోవాలో తదితర వివరాలు వారికి చెప్పాలని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలు కాన్పు ఇంటి దగ్గర కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు కావాలన్నారు. అప్పుడే తల్లి బిడ్డ క్షేమంగా ఆరోగ్యంగా ఉంటారని ఆయన మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, ఏఎన్ఎం మద్ధమ్మ, ఆశాలు పాల్గొన్నారు

## ఘనంగా టీజేఏ 10వ ఆవిర్భావ దినోత్సవం

### హాజరైన బీజేపీ అధికార ప్రతినిధి ప్రకాష్ రెడ్డి




**రవీంద్ర భారతి, జూలై 24 (నిఘా న్యూస్):** సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకంఅని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు రవీంద్రభారతిలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ(టీజేఏ) 10వ ఆవిర్భావ దినోత్సవం రాష్ట్ర టీజేఏ ఫౌండర్ ఉప్పల లక్ష్మణ్ సారథ్యంలో టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణారావు అధ్యక్షతన నిర్వహించారు. టీడీపీ అధికార ప్రతినిధి డా.ఎఎస్.రావు కేక్ కట్ చేసి టిజేఏ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రారంభించారు. రమణారావు మాట్లాడుతూ ఎన్.యు.జె(ఐ)కి అనుబంధంగా ఉన్న టీజేఏ రాష్ట్రంలో జర్నలిస్ట్ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పంధిస్తుందన్నారు. ఎన్.యు.జె(ఐ) సభ్యులు దన్నారపు రాజలింగం మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి టీజేఏ కృషి అభినందనీయం అన్నారు. ఈ సభలో ప్రముఖ పాత్రికేయులు వాసుదేవ రావు, బకార్ మీర్జా, సరితా, యూనియన్ ప్రతినిధులు అబ్దుల్ సత్తార్, సంపత్, ఖాసీం, ఖాలీక్ అహమ్మద్, గౌరీ, రాజు, నసీర్ ఖాద్రి, అరిఫ్, ఆసీఫ్, నాగేశ్వర్ రావు, డేవిడ్ జేమ్స్, కుమార స్వామి, యాదయ్య, సురేష్ తో పాటు 150 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ పార్టీ ఎల్ పి కార్యాలయంల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కు బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

*-ఉప్పల్, జూలై 24 (నిఘా న్యూస్):*

## అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయ నిధి



**బండ్లగూడ జాగిర్, జులై 24 (నిఘా న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించేందుకు కృషి చేస్తానని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బండ్లగూడకు చెందిన మద్దెల లావణ్య రూ.60 వేలు నాగుల విక్రమ్ కు రూ.25వేలు బైరాగి గూడకు చెందిన డి.రాజుకు రూ.27 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే తన నివాసంలో కార్పొరేటర్లు మహేందర్ గౌడ్ సాగర్ గౌడ్,పార్టీ నేతలు పాపయ్య, సురేష్ గౌడ్ తో కలసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.నాగేష్ గౌడ్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఘటానికి మహిళల పూజలు



**బాగ్ అంబర్ పేట్, జూలై 24 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ మహంకాళి అమ్మవారి ఘటానికి బాగ్ అంబర్ పేట్ శ్రీనివాస నగర్ కాలనీలో మహిళలు ఘన స్వాగతం పలికారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు గౌనీ మహేశ్వరీ ఆధ్వర్యంలో మహిళలు ఘటానికి స్వాగతం పలికి ఒడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మోర పండిత్ ముదిరాజ్ తలపై ఘటాన్ని ఎత్తుకొని కాలనీలో ఇంటింటికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో భారతి రెడ్డి, పద్మజాముదిరాజ్, విజయశ్రీ, సుజాత, సుమాలిక, లక్ష్మీ బాయ్, పల్లవి, ఝూన్సీ, లత, దేవి, ప్రణీత, శోభ, పొన్నాడ సుందర్ గురు స్వామి, జహంగీర్ సూర్య వంశీ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన




**నారాయణపేట, జూలై 24 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ బాలాజీ ఐటిఐ కాలేజీలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు. కాలేజీల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని, చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయడం జరుగుతుంది. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుంది. కావున అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యానాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షీ టీం పోలీసులు సమీనా, చెన్నయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూపతి నగర్ లో ఘనంగా బోనాలు



**సిరిసిల్ల, జూలై 24 (నిఘా న్యూస్):** సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డు భూపతి నగర్ లో అషాడ మాసాన్ని పురస్కరించుకొని బోనాల పండుగ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బోలగం నాగరాజు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, చేనేత కార్మికులకు చేతి నిండా పని ఉండాలనీ, గ్రామ దేవతలకు జలాభిషేకం,బోనాల పండగ చేయడం, జరిగిందనీ అన్నారు. తెలంగాణలో వ్యవసాయం వర్షాధారా పరిస్థితులపై ఆధారపడి ఉందనీ,కనుక సకాలంలో వర్షాలు పడాలని ఆ తల్లిను వేడుకుంటున్నామని అన్నారు.గ్రామ దేవతల అనుగ్రహం వల్ల రైతులు విత్తనాలు వేసిన సమయానికి వర్షాలు కురవడం వల్ల పంటలు సమృద్ధిగా పండుతాయని అన్నారు. దీనితో రైతులు,ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని అన్నారు.

# వెర్రి జీవితాల జీవనం సినిమా ప్రపంచం

- సినీ కార్మికుల జీవితాలకు అండగా కాంగ్రెస్
- ఐఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం



**పెబ్బేరు, జూలై 24 (నిఘా న్యూస్):** రోడ్డుపై నిలుచొని ప్రతి నిత్యం పనిచేసేదృష్టిలో, పనికోసం సినిమా అది ఓ రంగుల ప్రపంచం. తెరపై కమ్మని కదలతో కనువిందు చేస్తూ కనిపించే తెలియని కలల ప్రపంచం. వాస్తవీకతకు కనుచూపుదూరంలో కూడా దరిచేరలేని దరిద్రపు జీవితంతో ఊగిసలాడే దారుణజీవన విధానాల పూట గడవని రోజులతో ఈ రోజు గడవనీ రేపు నేనేంటో చూపుతానని విర్ర వీగే వెర్రి జీవితాల జీవన ప్రపంచం సినిమా ప్రపంచం. ఇటువంటి జీవితం గడుపుతున్న కొన్ని వేల, లక్షల మంది కార్మికులకు ఎవరి తోడులేక ప్రభుత్వ సహకారం అందక సరియైన గుర్తింపు లభించక ఎవరిని కలవాలో తెలియక, కలిసినప్పటికి కావలసిన అంశం ప్రస్థావించక ప్రతి నిత్యం ఏదో ఒక వేషంతో, మరేదో ఒక అవకాశం కోసం పడిగాపులు కాసి ప్రతి క్షణం నరక యాతనను అనుభవిస్తూ రంగుల ప్రపంచంలో తెరముందు తెరవెనుక అనే దుర్భర జీవనాన్ని గడుపుతున్న అనేకమంది లక్షల జీవితాలకు ఫెడరేషన్ అండగా ఉండబోతుందని కాంగ్రెస్ పార్టీ కార్మికుల విభాగం ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం ప్రకటనలో తెలియజేశారు. ఎన్నో ప్రభుత్వాలు మారాయి మరెందరో ముఖ్యమంత్రులు మారారు. కానీ ఇప్పుడున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఉన్న ప్రతి అబాగ్యుడి జీవితాల్లో వెలుగులు నింపటమే లక్ష్యంగా పనిచేస్తూ తనదృష్టికి వచ్చిన ప్రతి సమస్యపై వేగంగా స్పందిస్తూ ముందుకు వెళ్తున్నారు. కావున కార్మికుల కష్టాలను కడతేర్చే దిశగా ఎందరో కార్మికులకు అండగా కార్మిక విభాగం ఐఎన్టియుసి ఫెడరేషన్ కదలి వస్తుందని కటిక దరిద్రంలో ఉన్న జీవితాలకు వెలుగులు నింపేందుకు తనవంతు బాధ్యతతో ప్రభుత్వంతరపున ప్రతి ఒక్కరికీ సహకారం అందేలా కృషి చేస్తానని తన దృష్టిలో ఉన్న సమస్యలే కాక మరిన్ని సమస్యలను ఫెడరేషన్ దృష్టికి తీసుకువస్తే బాధ్యతాయుతంగా ప్రభుత్వపెద్దలను ఒప్పించి సమస్యల పరిష్కారం కోసం పూర్తి స్థాయిలో ప్రయత్నం చేస్తానని హామీఇస్తూ అన్ని రంగాల సినిమా కార్మికులు సంఘాలు మాతో చేయి కలపాలని ఒంటరిగా చేసే ప్రయత్నంకన్నా సంఘటీతమై చేసే సమయ స్ఫూర్తి మిన్న కావున సినీకార్మికుల చిన్న పెద్ద సంఘాలు అన్నీ కలిసి రావాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం పిలుపు నిచ్చారు.

# విజయపురి పోలీస్ స్టేషన్ లో మీట్ యువర్ ఎస్పి




**నాగార్జున సాగర్, జూలై 24 (నిఘా న్యూస్):** మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని నాగార్జునసాగర్ విజయపురి పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని స్థితిగతులు గురించి విజయపురి సర్కిల్ సిఐ బీసన్న, ఎస్ఐ సంపత్ గౌడ్ ను అడిగి తెలుసుకుని, రిసెప్షన్, స్టేషన్ రైటర్, లాక్ అప్, ఎస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తూ, భాదితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. హైవే వెంట దొంగతనాలు జరగకుండా పగలు రాత్రి పెట్రొలింగ్ నిర్వహించాలని, సి.సి కెమెరాల ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపార సముదాయాల నిర్వహులకు అవగాహన పెంచాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలని ఆదేశించారు. నాగార్జునసాగర్ రెండు రాష్ట్రాల సరిహద్దులో అక్రమ గంజాయి రవాణా జరగకుండా అను నిత్యం నిఘా ఏర్పాటు చేసి నిత్యం తనిఖీలు నిర్వహించాలని అన్నారు. పగలు,రాత్రి 24/7 పెట్రొలింగ్, బీట్లు నిర్వహించాలని పోలీసు సిబ్బంది అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారిని తక్షణమే ఆదుకొవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించి బాధితులకు తగు న్యాయం జరిగేలా పోలీస్ సిబ్బంది పనిచేయాలని, సామాన్యుడు పోలీస్ స్టేషన్ కి వస్తే తగు న్యాయం జరుగుతుంది అనే నమ్మకం కలగజేసేల పని చేయాలని అప్పుడే ప్రజలలో పోలీస్ శాఖ పైన నమ్మకం కలుగుతుంది అన్నారు. పోలీసు స్టేషన్లో నిర్వహించిన మీట్ యువర్ ఎస్పి కార్యక్రమానికి నాగార్జున సాగర్ పోలీసు స్టేషన్ పరిధిలో విశేష స్పందన వచ్చింది.జిల్లా ఎస్పి పిర్యాదారులతో తమ సమస్యల పట్ల నేరుగా మాట్లాడి, పరిశీలించి సత్వర పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. మారుమూల గ్రామాల్లోని ప్రజలు జిల్లా కేంద్రానికి రాలేక ఇబ్బందులు పడుతున్నారని దీని కోసం ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను పరిస్కరించుటయే ద్యేయంగా ఈ ప్రోగాం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఇక నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రతి వారానికి ఒక సారి మండల పోలీసు స్టేషన్లో మీట్ యువర్ ఎస్పి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డి.ఎస్.పి.రాజశేఖర్ రాజు విజయపురి సర్కిల్ సి.ఐ బీసన్న యస్.ఐ సంపత్ గౌడ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపికి గుణపాఠం చెప్పాల్సిందే

### కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం



**గార్ల, జులై 24 (నిఘా న్యూస్):** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ పై సవతి తల్లి ప్రేమ కనబరుస్తూ అన్యాయం చేసిందని బహుజన్ సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షుడు అజ్మీర వెంకన్న నాయక్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడుసార్లు అధికారంలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ప్రతిసారి బడ్జెట్ లో తెలంగాణకు మళ్ళీ మొండి చేయి చూపిస్తూ నిరాశ పరుస్తుందని పునర్విభజన చట్టం ప్రకారం. తెలంగాణ లోని వెనుకబడి నటువంటి ఏజెన్సీ జిల్లాలు అయినటువంటి ములుగు జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయం గతంలో పేరుకే చెప్పడం జరిగిందని కానీ ఇప్పటివరకు డబ్బులు కేటాయించ లేదని, మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారంలో ఉక్కు పరిశ్రమ స్టిల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఇలా ఎన్నో సంవత్సరాలుగా స్థానిక ప్రజలకు ఊరటను కలిగిస్తుందని ఈ సారైనా బడ్జెట్లో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ప్రస్తావన రాకుండా ప్రజల ఆశలకు నీళ్లు వదిలిందన్నారు. ఏపీకి అదిరే ప్యాకేజీ ఇచ్చి తెలంగాణకు గుండు సున్నా చూపిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా నిర్లక్ష్యం వహించడం సబబు కాదన్నారు. భారతీయ జనతా పార్టీకి 8 మంది ఎంపీలను గెలిపించిన తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసినందుకు రాబోయే సంస్థా గత ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.

# తెలంగాణ నయా పైసా కేటాయించని కేంద్ర బడ్జెట్

### బడ్జెట్ పత్రాలను తగలబెట్టిన సిపిఎం



**అంబర్ పేట్, జూలై 24 (నిఘా న్యూస్):** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేయడం పట్ల సిపిఎం అంబర్ పేట్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ అంబర్ పేట్ బతుకమ్మ కుంట లేబర్ అడ్డ వద్ద కార్యకర్తలు బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యుడు మహేందర్ మాట్లాడుతూ వడ్డించేవాడు మనవాడైతే ఏ వరుసలో కూర్చున్నా మనకు దక్కాల్సింది దక్కుతుందని,మనవాడు కాకుంటే ముందు వరుసలో కూర్చున్నా పచ్చడి మెతుకులే దిక్కు అవుతాయన్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ పట్ల బీజేపీ సర్కార్ అనుసరించిన తీరు, ప్రాజెక్టుల నుంచి మొదలుకుని పరిశ్రమల వరకు నిధుల కేటాయింపులో చాలా అన్యాయం జరిగిందని, బడ్జెట్లో ఏపీ పునర్విభజన చట్టం గురించి పలుమార్లు ప్రస్తావించినప్పటికీ ఎక్కడా తెలంగాణ ఊసేత్తలేదన్నారు. అక్కున చేర్చుకుని ఎనిమిది సీట్లు కట్టబెట్టినందుకు రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపిందని, మంగళవారం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన రూ.48 లక్షల 20 వేల 512 కోట్ల బడ్జెట్లో నయా పైసా కేటాయించలేదని ఆయన ఆరోపించారు. తెలంగాణకు ఒక్క కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదని, మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, రీజినల్ రింగ్‌రోడ్ నిర్మాణంపై రాష్ట్రం చేసిన విజ్ఞప్తికి స్పందించ లేదన్నారు. బడ్జెట్ మొత్తంలో తెలంగాణకు సంబంధించి హైదరాబాద్, బెంగళూరు ఇండిస్ట్రియల్ కారిడార్ అంశాన్ని మాత్రమే ప్రస్తావించారని, ఈ ప్రాజెక్ట్‌కు ఆర్థిక తోడ్పాటు నందిస్తామని చెప్పారే తప్ప ఎన్ని నిధులు వెచ్చిస్తారో వెల్లడించలేదన్నారు.రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,సంజయ్ లు తమ పదవుల కోసం లాలూచి పడ్డారే తప్ప రాష్ట్ర ప్రయోజనాల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట్ జోన్ కమిటీ నాయకులు జి.రాములు, బి.సుబ్బారావు, ధన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సరైన పత్రాలు ఉంటేనే వాహనాలు కొనాలి

### సాయిలీలా బైక్ జాగృతి షోరూంలో పోలీసుల తనిఖీలు



**తూప్రాన్, జూలై 24 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని సాయిలీలా బైకు షోరూమ్ ను తూప్రాన్ సిఐ రంగకృష్ణ ఎస్ఐ శివానందంలు కలసి తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా సాయిలీలకు సంబంధించిన మూడు గోడౌన్ లలో అన్ని రకాల 250 బైక్ లను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ రంగకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా వెహికల్ కు సంబంధించిన పత్రాలు లేకుండా బైకులను కొనుగోలు చేయరాదని పిదప అమ్మరాదని వివరిస్తూ పేద ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో వారి వద్ద ఉన్న బైకులను అమ్మడం జరుగుతుందని అప్పుడు కొనుగోలు చేసే వ్యక్తులు పత్రాలను సరిచేసుకొని తీసుకోవాలని వివరించారు. ఇందులో ఏవైనా దొంగ వెహికిల్స్ ఉన్నచో కొనుగోలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తామని సాయిలీల యజమానిని హెచ్చరించారు.వీటికి సంబంధించిన సరైన పత్రలను తీసుకొని పిఎస్ లో చూపించాలని సరైన అనుమతి పత్రాలు లేని బైకులను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## హైలెవల్ బ్రిడ్జి పనులను పరిశీలించిన నిరంజన్ రెడ్డి



**వనపర్తి, జులై 24 (నిఘా న్యూస్):** పెద్దమందడి మండలం చిమనగుంటపల్లి, అంకూరు గ్రామాల మధ్య నిర్మాణంలో ఉన్న హైలెవల్ బ్రిడ్జి పనులను బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సాగునీళ్ళు అందుబాటులోకి వచ్చాయని, అందుకు అనుగుణంగా నీటి సరఫరా, రవాణా సౌకర్యాలు మెరుగు పడటానికి నియోజకవర్గంలో అనేక హైలెవల్ బ్రిడ్జిలను నిర్మించడం జరిగిందన్నారు. అందులో కొన్ని పూర్తి అయ్యాయని కొన్ని నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. వాటిని వేగంగా పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లు కృషి చేయాలని, అధికారులు అందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాలిశ్వర్ రెడ్డి, పురేందర్, చిట్యాల రాము తదితరులు ఉన్నారు.

## జెల్పల్లిలో ఘనంగా కేటీఆర్ జన్మదినం



**పహాడీషరీఫ్, జులై 24 (నిఘా న్యూస్):** జలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వాది ఉదా ప్రైమరీ స్కూల్లో తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజును కౌన్సిలర్ షేక్ అఫ్జల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు బిస్కెట్లు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోయువ నాయకుడు సయ్యద్ హుస్సేన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**అచ్చంపేట, జులై 24 (నిఘా న్యూస్):** అచ్చంపేట పట్టణం లో బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేష్ రావు, కుత్బుద్దీన్, పార్టీ నాయకులు అమీనొద్దీన్, శంకర్ మాదిగ, గంట్ల సురేష్, చింత చందు, ఖలీల్ ఖాన్, పానుగంటి కరుణాకర్, రేణయ్య, సోషల్ మీడియా ఇన్చార్జి పిల్లి బాలరాజు జానీ, జిమ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నిధులతో ఎల్ఈడి లైట్లు



**అచ్చంపేట, జులై 24 (నిఘా న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామానికి అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ నిధులతో 31 ఎల్ఈడి లైట్లు మంజూరు కావడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రేణయ్య తెలిపారు. వీటిని అన్నిటిని గ్రామంలో మెయిన్ రోడ్డు వెంబడి వేయించడం జరిగిందని ఈ లైట్లు కేటాయించి నందుకు మాచారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంత బాలకిష్టయ్య,యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జక్క రామాంజనేయులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లయ్య,కృష్ణయ్య,ఎడెల్లి సైదులు రాజయ్య, రామకృష్ణ శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ లో ఇన్వెస్టర్ సెర్మణి వేడుకలు

### హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి



**మేడ్చల్, జులై 24 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో బుధవారం ఘనంగా ఇన్వెస్టర్ సెరమణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు వారి నృత్యాలతో చూపరులను అలరించారు. చైర్ పర్సన్ మర్రి దీపికా రెడ్డి మాట్లాడుతూ ఒక విద్యార్థికి మంచి ప్రవర్తన వినయ విధేయతలు ఇంత అవసరమని నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులు బాగా చదివి వారి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు.

## వర్షాలకు నేలకు కూలుతున్న చెట్లు

### నిమిషాల వ్యవధిలో స్పందించిన ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్



**మేడ్చల్, జులై 24 (నిఘా న్యూస్):** రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అక్కడక్కడ చెట్లు నేలకూలుతున్నాయి. విరిగిన చెట్లు రోడ్లపై పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం రోడ్డుపై చెట్టు కూలి పోవడంతో కొద్దిసేపు వాహనదారులకు ఇబ్బందిగా మారింది. అదే సమయంలో అటుగా వెళుతున్న కలం నిఘా రిపోర్టర్ అది గమనించి మేడ్చల్ ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ కు విషయాన్ని వివరించారు. వెంటనే స్పందించిన ట్రాఫిక్ సిఐ హనుమ గౌడ్ తన సిబ్బందిని పంపించి రోడ్డుపై ఉన్న చెట్టును గ్రీన్ సహాయంతో పక్కకు తొలగించారు. దీంతో వాహనదారులు సిఐకి ధన్యవాదాలు తెలిపారు.

## లక్ష్యంతో చదివితే విజయం ఖాయం

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట, జూలై 24 (నిఘా న్యూస్):** విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. బుధవారం ఊట్కూర్ మండల కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు గురించి తెలుసుకున్నారు. ఒక్కో తరగతికి ముగ్గురు విద్యార్థులు చొప్పున అనుపస్థితి (ఆబ్ సెంట్) కావడంపై కలెక్టర్ ఉపాధ్యాయులను ప్రశ్నించారు. విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా రాకపోతే వారి తల్లిదండ్రులకు ఫోన్లు చేసి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల ఆవరణలో ఫర్నిచర్ వృధాగా ఎందుకు వేశారని, ఏవైనా ప్రభుత్వ కార్యాలయాలకు ఫర్నిచర్ ను పంపించాలన్నారు. అయితే ఉన్నత పాఠశాల ఆవరణలోనే ఉర్దూ మీడియం కొనసాగుతుండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పలువురు గ్రామస్తులతో పాటు ఉపాధ్యాయులు కలెక్టర్ కు విన్నవించగా, జిల్లా విద్యాశాఖ అధికారి, తహసిల్దార్, ఎంపీడీవో లు ఒక కమిటీగా ఏర్పడి గ్రామ పెద్దల సలహాలు సూచనలతో పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.

# పోడు భూముల సమస్యలనూ పరిష్కరించాలి

- ఆశాస్త్రీయంగా తండాల పంచాయతీలు
- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట, జులై 24 (నిఘా న్యూస్):** అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో అచ్చంపేట నియోజకవర్గం నల్లమలలో తండాలను అశాస్త్రీయంగా గ్రామ పంచాయతీలుగా చేయడాన్ని అసెంబ్లీలో లేవనెత్తారు. ఇప్పటి కి కూడా తండాలు గూడాలలో గిరిజన ఆదివాసి ప్రాంతాల్లో మౌలిక వసతులు లేవు రోడ్లు త్రాగునీరు విద్య వైద్య సౌకర్యాలు గత ప్రభుత్వం విస్మరించింది. కాబట్టి మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రాంతాలకు మౌలిక వస్తువులు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ. ఈ సందర్భంగా అసెంబ్లీలో ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా విడదీసి తమ ఓటు బ్యాంకు లబ్ధి పొందడానికి మాత్రమే చేశాయని. నల్లమలలో గిరిజనులు ఆదివాసులు సాగు చేసుకుంటున్నటువంటి పోడు భూముల విషయంలో గత ప్రభుత్వం ఇచ్చినటువంటి పట్టాలలో ఎవ్వరు కూడా వ్యవసాయం చేసుకోవడానికి నోచుకోవడం లేదని అన్నారు. సభలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క స్పందించి వెంటనే తండాలు గిరిజన ప్రాంతాలు పోడు భూముల విషయంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్కకు డాక్టర్ వంశీకృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

# షూటింగ్ బాల్ అభివృద్ధికి కృషి

### ప్రముఖ వైద్యులు డా.శంకర్ శర్మ



**కర్నూల్, జూలై 24 (నిఘా న్యూస్):** చిత్తూరు జిల్లా కుప్పం పట్టణంలో వచ్చేనెల 10, 11 తేదీల్లో జరగబోయే ఏడవ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అంతర్ జిల్లాల షూటింగ్ బాల్ పోటీల్లో రాణించాలని అధికారులు ఆశీర్వదించారు. కర్నూలు జిల్లా షూటింగ్ బాల్ ఎంపికలలో పాల్గొన్న క్రీడాకారులకు అభినందనలు తెలియజేయడానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రముఖ వైద్యుడు డా.శంకర్ శర్మ హాజరయ్యారు. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ షూటింగ్ బాల్ అనే క్రీడ పురాతన క్రీడ అని ఈ క్రీడను అభివృద్ధి పరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మరో అతిథిగా విచ్చేసిన జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ షూటింగ్ బాల్ క్రీడ కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖచే గుర్తింపబడినది అని తెలిపారు. విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతి రావు ప్రసంగిస్తూ షూటింగ్ బాల్ క్రీడను అభివృద్ధి పరిచేందుకు తన వంతు సహాయం చేస్తానని తెలిపారు. క్రీడాకారులు రాణించి జిల్లా జట్టుకి ఎంపికై రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లాను విజేతగా నిలపాలని తెలిపారు. షూటింగ్ బాల్ అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తున్న రాష్ట్ర కార్యదర్శి పరుశ రాముడును అభినందించారు. జిల్లా వ్యాప్తంగా 12 బాలురు జట్లు 10 బాలికల జట్లు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగరాజు, షూటింగ్ బాల్ కోచ్ మల్లికార్జునతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు సుభాన్ భాష, కిరణ్ కుమార్, చిట్టి బాయ్, రాఘవేంద్ర, ప్రభాకర్ యాదవ్ అమృత, జాకీర్ భాష, గీత తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ పై కాంగ్రెస్ నాయకుల నిరసన



**మేడ్చల్, జులై 24 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి నిరసన గా బుధవారం మేడ్చల్ మండల కాగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమణారెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ రహదారి పై ధర్నా నిర్వహించారు. అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దహనం చేసి కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం ఎప్పుడు తెలంగాణ పై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. బిజేపీ పార్టీకి సంబంధించిన 8 మంది ఎంపీలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు గెలిపిస్తే, బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం చేశారన్నారు. బడ్జెట్ విషయంలో తెలంగాణ బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారని, ప్రజలకు ఏం సమాదానం చేప్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపులపై నిఘా పెంచాలి

- బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి
- పోలీస్ కమిషనర్ అనురాధ



**బెజ్జంకి, జూలై 24 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పోలీస్ స్టేషన్ ను బుధవారం సందర్శించిన పోలీస్ కమిషనర్ అనురాధ పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు స్టేషన్ రికార్డ్స్ సిడి ఫైల్స్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కేసులో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి దరఖాస్తుకు రిసిప్ట్ ఇవ్వాలని రిసెప్షన్ అంకిత భావంతో విధులు నిర్వహించాలని, అదే సమయంలో ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై విధులు నిర్వహించాలని సైబర్ నేరాల గురించి ప్రజలు ఎవ్వరూ సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతి రోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రజలకు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని సూచించి విపిఓ విలేజ్ పోలీస్ ఆఫీసర్ బుక్స్ తనిఖీ చేశారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల వల్ల కలిగే పర్యవసానాలు స్కూల్ లలో కాలేజీలలో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలు అమ్మే వారిపై సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలని తెలిపారు. గ్రామాలలో మండల కేంద్రంలో అక్రమంగా బెల్టు షాపులు నిర్వహించే వారిపై నిఘా పెంచాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూడాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శించి ప్రజల సాధక బాధకాలు తెలుసు కోవాలని కోరారు. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని నూతన చట్టాల గురించి గ్రామాలలో మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. సిబ్బంది సాధక బాధలు అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఆగస్టు 15 తర్వాత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ మెడికల్ టెస్ట్ లు చేయించు కోవాలని తెలిపారు. స్కూళ్లు కాలేజీలు బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో పనిచేయని సీసీ కెమెరాలకు సంబంధిత వ్యాపారులు ప్రజాప్రతినిధులతో కలసి నేను సైతం ద్వారా రిపేర్ చేయించాలి, కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలు గురించి వ్యాపారస్తులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విధినిర్వహణలో పోటీపడి విధులు నిర్వహించే వారికి ప్రతి నెల రివార్డులు అవార్డులు అందజేయడం జరుగు తుందన్నారు. రాష్ట్ర కేంద్రస్థాయిలో బెస్ట్ పోలీస్ స్టేషన్ ఎంపిక పోలీస్ అధికారులు సిబ్బంది సమిష్టిగా కృషిచేసి ఎంపికయ్యే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సమూలంగా నిర్మూలించాలని తెలిపారు. పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలుపుతూ పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపి మధు, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ కమలాకర్, ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్, బెజ్జంకి ఎస్ఐ కృష్ణారెడ్డి, ఏఎస్ఐ శంకర్ రావు, హెడ్ కానిస్టేబుళ్లు ఎల్లయ్య, కనకయ్య, అంజయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాప్రాలో ఘనంగా కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు





**కాప్రా, జూలై 24 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజు వేడుకలు ఆ పార్టీ నాయకులు కార్య కర్తలు ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వేడుకలలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. కేటీఆర్ ను కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు చెప్పారు. నాచారం డివిజన్ లో కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ ఆధ్వర్యంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. డివిజన్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మల్లాపూర్ డివిజన్ లో కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ఆధ్వరంలో మల్లాపూర్ బీఆర్ఆర్ నాయకులు కార్యకర్తలు కేటీఆర్ జన్మ దిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా మల్లాపూర్ కౌండిన్య భవన్ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. హెల్మెట్స్ పంపిణీ, కేక్ కటింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బడ్జెట్ బాగుందని మిఠాయిలు పంచిన బిజెపి



**నల్లకుంట, జూలై 24 (నిఘా న్యూస్):** దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా బడ్జెట్ ను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో బిజెపి నాయకులు ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావు,నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృత, అంబర్ పేట కన్వీనర్ శ్యామ్ రాజ్, నాయకులు మధుసూదన్ యాదవ్ లక్ష్మణ్, కిషోర్ కుమార్, ధర్మేందర్, వెంకటేష్ గౌడ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతల రక్తదాన శిబిరం



**మేడ్చల్, జులై 24 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం చాల సంతోషంగా ఉందని మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా నగరంలోని తెలంగాణ భవన్ లో నిర్వహించిన రక్తదాన శిభిరంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారు తెలంగాణ కై అలుపెరగని పోరాటం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిభిరంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉంటూ పార్టీని, పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పల చూసుకుంటున్న కేటీఆర్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకునేలా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ డైకెర్టర్ ఒగ్గు శంకర్, మేడ్చల్ మున్సిపాలిటీ జనరల్ సెక్రటరీ విష్ణు చారి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బలగం రవి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి ఎస్టీ సమస్యలపై కమిషన్ కు వినతి పత్రం



**అచ్చంపేట, జులై 24 (నిఘా న్యూస్):** హైదరాబాద్ లో ఎస్సి,ఎస్టీ కమిషన్ సభ్యులను కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసుల అన్యక్రాంతమైన భూములను, ఎవరైతే పట్టాదారులుగా ఉన్నారో, వారికి భూములను, తిరిగి ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సి ఎస్టీ భూసమస్యలు ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసుల సంబంధించిన విషయాలపై ఎస్సి ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబులతో పెరుముల రాజేష్ రాష్ట్ర యువ నాయకులు చర్చించి పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతం చేసి లబ్ధిదారులకు తగిన న్యాయం చేయగలరని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని యూత్ నాయకులు రాజేష్ తెలిపారు.



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను తిలక్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు గోనె ప్రదీప్ రావు ఆధ్వర్యంలో కార్యకర్తలు కేక్ కట్ చేసికేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.జనార్ధన్ ఎస్.రాజు,శంకర్, అరుణ్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

*-నల్లకుంట, జూలై 24 (నిఘా న్యూస్):*

## విద్యార్థులకు షూ, టై బెల్టులు అందజేత



**మోత్కూరు, జూలై 24 (నిఘా న్యూస్):** మున్సిపాలిటీలోని అంగడి బజారులో ఉన్న ప్రాథమిక పాఠశాల,పద్మశాలి కాలనీలో ఉన్న పాఠశాల విద్యార్థులకు బుధవారం మోత్కూర్ పట్టణానికి చెందిన రాపోలు శేషాద్రి జ్ఞాపకార్థం ఆయన చిన్న కుమారుడు రాపోలు వెంకటేశ్వర్లు బూట్లు,బెల్టులు, టై 150 మందికి పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు విద్యను అభ్యసిస్తారని,అలాంటి విద్యార్థులకు ధాతలు ముందుకు వచ్చి మంచి చేయడం సంతోషించదగ్గ విషయమని,ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ధాత రాపోలు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉత్తమ పౌరులుగా ఎదిగి ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేషాద్రి సతీమణి రాపోలు సుగుణమ్మ,రాపోలు స్వాతి, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య,కమీషనర్ శ్రీకాంత్,పాఠశాల చైర్మన్ జమీలా,రిటైర్డ్ ఉపాధ్యాయులు అవిశెట్టి అవిలిమల్లు ప్రధానోపాధ్యాయులు ఆర్.రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయులు బి.హనుమంతు,కె.అరుణాదేవి బి.లలిత కె.సౌజన్య, జ్యోతి, అనిత, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని ఓర్వ లేకనే విపక్షాల నిందలు

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**పెబ్బేరు, జూలై 24 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీపై అపనిందలు మోపుతున్నారని రైతు రుణమాఫీలో అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు రుణమాఫీ అవుతుందని,ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి బ్యాంకులో రైతులు ఆనందంగా వారి వారి రుణమాఫీ ఖాతాలను పునరుద్ధరించుకుంటున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన గోపాల్ పేట మండలంలోని గ్రామీణ వికాస్ బ్యాంకును సందర్శించి బ్యాంకు వద్ద ఉన్న పలువురు మహిళ రైతులతో ఆయన మాట్లాడారు. వారికి లక్ష రూపాయల రుణమాఫీ అయిందని మహిళ ఎంతో ఆనందంతో ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినా పథకాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఉచిత బస్ ఏర్పాటు చేయడం వల్ల మహిళలకు ఎంతో మేలు చేకూరుతుందని వారు ఆనందం వ్యక్తం చేసారు. అనంతరం ఎమ్మెల్యే బ్యాంక్ మేనేజర్ తో మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని ఆదేశించారు. రుణమాఫీ పొందిన ప్రతి రైతుకు అవసరమున్న ప్రతి ఒక్కరికీ తిరిగి రుణం అందించాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కారేపల్లి, జూలై 24 (నిఘా న్యూస్):** కారేపల్లి సినిమా సెంటర్ లో మదన్ లాల్ యువసేన ఆధ్వర్యంలో మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా నాయకుడు మాజీ వార్డ్ మెంబర్ గౌసిద్దీన్ సీనియర్ నాయకుడు గంగర బోయిన సత్యనారాయణ యువజన నాయకుడు గంగరబోయిన మురళి కొప్పెర సాయి భూక్య అనిల్ అజ్మీర రాజేష్ దామెర్ల నాగరాజు బట్టు కళ్యాణ్ కాకటి సాయి అలగడి ఉపేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పచ్చదనం పరిశుభ్రతపై పాఠం చెప్పిన కలెక్టర్

**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**



**సంగారెడ్డి, జులై 24 (నిఘా న్యూస్):** జిల్లాలోని పాఠశాల్లో పరిశుభ్రత ,పచ్చదనం తప్పని సరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. బుదవారం కళ్హేర్ మండల కేంద్రము లో ప్రభుత్వ పాఠశాల, సమాజిక ఆరోగ్య కేంద్రం నిజాం పేట గురుకుల పాఠశాల సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు, వైద్య సిబ్బంది రాత్రి వేళల్లో అందుబాటులో ఉండాలన్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచు కోవలని సూచించారు. వర్షాకాలంలో సంభవించే వ్యాధులను దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యమే ప్రథమ కర్తవ్యంగా లక్షం పెట్టుకొని ప్రతీ పాఠశాలలో పచ్చదనం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. త్రాగునీరు కలుషితం కాకుండా పైప్ లైన్ లీకేజీలను అరికట్టి, త్రాగునీరును శుద్ధి చేసి ప్రజలకు అందించాలన్నారు. సీజనల్ వ్యాధులు నియంత్రణ, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా వ్యాధులు ప్రబలితే తక్షణమే వైద్య క్యాంపులు నిర్వహించి వ్యాధుల నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా నీళ్లు, ఆహార కల్తీ వల్ల ప్రజలకు వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని పటిష్టమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ముఖ్యంగా డయేరియా వంటి వ్యాధులు ప్రభలుతాయని, ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించే విదంగా అవగాహన కల్పించాలన్నారు. ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అన్ని సంక్షేమ హాస్టళ్లను ప్రత్యేక అధికారులు తనిఖీ చేసి పారిశుధ్యం ఆహార కల్తీ లేకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. దోమలు నివారణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పరిసరాలను పరిశుభ్రం చేయు విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. వన మహోత్సవంలో భాగంగా ప్రతి పాఠశాలల్లో అవెన్యూ డ్రైవ్ చేపట్టాలని అన్నారు. నాటిన ప్రతి మొక్కను జియో టాగ్ చేయాలని సూచించారు. నూటికి నూరు శాతం మొక్కలు నాటి పచ్చదనం విస్తరించే విధంగాగా ఉండాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది అందరూ సమయ పాలన పాటిస్తూ రోగులకు నాణ్యమైన సేవలు అందించేలా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. రాత్రి వేళల్లో డాక్టర్లు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రులకు మాత్రమే రోగులను పంపాలని, ప్రైవేట్ ఆసుపత్రులకు రోగులను పంపారదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఆర్ డి ఓ అశోక్ చక్రవర్తి తహసీల్దార్లు నాగజ్యోతి వెంకటేశ్వర్లు ఎంపిడి ఓ శ్రీనివాసులు, ఆరోగ్య కేంద్రం సూపరెంటెండెంట్ అనిల్ రెడ్డి గురుకుల ఉపాధ్యాయులు నిర్మల,పుష్పలత ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు.

# సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారిగా డా.సాయి బాబ



**హైదరాబాద్, జూలై 24 (నిఘా న్యూస్):** వికారాబాద్ జిల్లాలో జిల్లా ప్రోగ్రామ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సాయి బాబ బదిలీపై హైదరాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారిగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని డాక్టర్ సాయి బాబా వెల్లడించారు. ఆరోగ్య పర్యవేక్షణ లో భాగంగా తనకు బాధ్యతలు అప్పగించిన కింగ్ కోటి క్లస్టర్ పరిధిలోని హైదరాబాద్ నగరంలోని కింగ్ కోటి, గగన్ మహల్, డి.బి.ఆర్. మిల్స్, సుల్తాన్ బజార్, ఇస్మియా బజార్, బొగ్గు కుంటలో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పర్యటించి ఆరోగ్య కేంద్రాలలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అనుసరించి పరిశీలించడం జరిగిందని వివరించారు. ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన రోగులతో ఆప్యాయంగా పలకరించి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, డాక్టర్లకు, వైద్య సిబ్బందికి సూచించడం జరిగిందని పేర్కొన్నారు. వర్షాకాలం కొనసాగుతుంది కావున ముసురు వర్షాలు కురుస్తున్నాయి. తద్వారా కాలానుగుణ వ్యాధులు ప్రజలకు సంక్రమించడానికి అవకాశం ఉందని, డాక్టర్లు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి అహర్నిశలు కృషి చేయాలని కోరారు. ఆరోగ్య కార్యక్రమాలు సకాలంలో నిర్వహించి, లక్ష్యాలను అధిగమించాలని వెల్లడించారు. ప్రజలకు రోగాల బారిన పడకుండా ముందస్తు పాటించే ఆరోగ్య పద్ధతులను అవగాహన కల్పించి, వారు రోగాల బారిన పడకుండా చైతన్య పరచాలని తెలిపారు. నూతనంగా సీనియర్ ప్రజా వైద్య ఆరోగ్య అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సాయిబాబాకు, డాక్టర్లు, వైద్య సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలతో, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన రైతులు బీమా కోసం దరఖాస్తు చేయండి




**పెబ్బేరు, జూలై 24 (నిఘా న్యూస్):** అర్హులైన రైతులు రైతు బీమా చేసుకోవాలని ఏఈఓ పుష్పలత తెలిపారు. పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో మంగళ, బుధవారం నాడు రైతు బీమా దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 నుంచి 59 వయస్సు ఉన్న వారు రైతుబీమాకు అర్హులన్నారు. కొత్తగా పట్టా పాసుబుక్ 28 జూన్ 2024 రిజిస్ట్రేషన్ పూర్తయిన రైతులు, ఇప్పటి వరకు రైతు బీమా నమోదు చేసుకోని రైతులు వచ్చే నెల 4వ తేదీ వరకు రైతుబీమా చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు రైతు బీమా ఫారం,పట్టా పాస్ బుక్,ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ పట్టా దారు స్వయంగా రైతు వేదిక దగ్గర అందజేయాలన్నారు. రైతుబీమాలో తప్పుల సవరణకు ఈ నెల 29 వరకు అవకాశం ఉందన్నారు. రైతు బీమా కోసం రైతులు కేవలం దరఖాస్తు ఫారం నింపి వ్యవసాయ అధికారులకు అందిస్తే చాలు ఏటగటాల్సిన బీమా కిస్తులను ప్రభుత్వమే చెల్లిస్తుందని ఆమె అన్నారు. రైతు కుటుంబాలు పెద్దదిక్కుగా ఉండే అకాల మరణం సంభవించినప్పుడు వారి కుటుంబాలు రోడ్డున పడకుండా ఉండేందుకు వారికి చేదోడుగా నిలిచేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీమా పథకాన్ని అమలు చేసిందని నామినేకి ఐదు లక్షల బీమా వర్తించేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిందని ఆమె అన్నారు. దరఖాస్తుల స్వీకరణ గడువు సమీపిస్తున్న రైతులు ముందుకు రాకపోతే మళ్లీ ఏడాది వరకు వేచి ఉండాల్సిందే అని ఆమె అన్నారు.

# ప్రతి బ్యాంకులో ఫిర్యాదుల కేంద్రం




- **రైతు రుణమాఫీని వేగవంతం చేయాలి**
- **జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**సిద్ధిపేట, జూలై 24 (నిఘా న్యూస్):** వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకు అధికారులతో కలిసి సమన్వయంతో, లక్ష లోపు ఉన్న రైతుల ఋణమాఫీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ మను చౌదరి, సిద్ధిపేట జిల్లా లిడ్ బ్యాంకు అధికారి హరిబాబును ఆదేశించారు. బుధవారం సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్దిపేట బ్రాంచ్, ఎస్ బి ఐ బ్యాంకులను జిల్లా కలెక్టర్ సందర్శించి వ్యవసాయ, వాణిజ్యశాఖ బ్రాంచ్ లను తనిఖీ చేశారు. రైతు రుణమాఫీ వివరాలతో పాటు పంట రుణాల వివరాల జాబితా పరిశీలించడంతో పాటు, తిరిగి ఎంత మంది రైతులకు పంట రుణాలను అందించు జాబితాను తయారు చేస్తున్నారని బ్యాంకు అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతు రుణ మాఫీలో ఎక్కడైనా సమస్యలు ఎదురైనప్పుడు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు. అని అడిగారు. రైతు రుణమాఫీ సమస్యలు సకాలంలో పరిష్కారంలోకి రావాలంటే మండల వ్యవసాయ శాఖ అధికారుల సహకారం తప్పనిసరని అన్నారు. రైతులకు ఆర్థికంగా చేయూత నందించే బాధ్యత మన అందరిపై ఉన్నప్పుడే రాష్ట్రంలో వ్యవసాయ రంగం మరింత ముందుకు చేకూరుతుందని అన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల వరకు పంట రుణమాఫీ కార్యక్రమం తీసుకువచ్చిందని, లక్ష రూపాయల లోపు విడుదలైన రైతు రుణమాఫీ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి ఈనెల నెలాఖరులోగా ఆయా రైతులకు కొత్త రుణాలను అందించాలని అన్నారు. అదేవిధంగా లక్ష లోపు పంట రుణం ఉండి మాఫీ కాని రైతుల ఫిర్యాదులను తీసుకొనుటకు ప్రతి బ్యాంకులో ఒక కౌంటర్ ను ఏర్పాటు చేసి వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశలో తీసుకు పోవాలని జిల్లా లిడ్ బ్యాంకు అధికారి హరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ వికాస్, మేనేజర్ సురేష్, ఎస్ బి ఐ చీఫ్ మేనేజర్ జయంత్, మేనేజర్ సుధీర్, ఆయా బ్యాంకుల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**కారేపల్లి, జూలై 24 (నిఘా న్యూస్):** వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన సందర్భంగా హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు వారిని కలిసి కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సింగరేణి మండల నాయకులు మేదరి టోనీ. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తోటకూరి రాంబాబు, మైనారిటీ నాయకులు ఎస్కే షఫీ, కనతాల ఉపేందర్, బావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు ప్రారంభం



**మేడిపల్లి, జూలై 24 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ లో విద్యుత్, డ్రైనేజీ, రోడ్ల వంటి మౌలిక వసతులు కల్పించాలంటూ ప్రజావాణిలో కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. అధికారులు వెంటనే స్పందించి రెండవ డివిజన్లోని ధరణి కాలనీ, కాకతీయ నగర్, సాయి నగర్, కమలానగర్, సుదర్శనగర్, సూర్యోదయ నగర్ పంచవటి కాలనీలలో ప్రజలకు డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ప్రారంభించిన పనులను పరిశీలించుటకు పిఎంసి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత నాయక్ తన అనుచరులతో కలిసి పర్యటించారు. సంబంధిత కాంట్రాక్టర్ తో కలిసి నాణ్యతలో ఎటువంటి లోపం జరగకూడదని సూచించారు. అలాగే డ్రైనేజ్ సమస్యతో పాటు మంచినీటి పైపులైన్ల సమస్యలు కూడా పూర్తి కావాలని కోరారు. కాలనీ సమస్యల పరిష్కారానికి సహకరిస్తున్న కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవికి, అధికార యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం



**వరంగల్, జులై 24 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల శంభునిపేటలో బుధవారం ప్రభుత్వ టీచర్స్ సంఘం జిల్లా ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలో పదోన్నతి పొందిన సుమారు 40 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో అభినందన సన్మాన కార్యక్రమం జరిగింది. పదోన్నతి ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా బోధనఉత్సాహంతోచేయుటకువీలవుతుందనిరాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ శారదాబాయి, మట్టేవాడ హెడ్మాస్టర్ అరుణ, చార్బోలి ప్రధాన ఉపాధ్యాయురాలు మాధవి,జిటిఏ జిల్లా అధ్యక్షులు బుచ్చిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరచారి, కోశాధికారి రాములు, అసోసియేట్ ప్రెసిడెంట్బిల్లాకోటేశ్వర్,హన్మకొండ జిల్లా అధ్యక్షులు. జి.వెంకటేశం వరంగల్, ఖిలా వరంగల్ మండలాల కార్యవర్గ సభ్యులు, సన్మాన గ్రహీతలు, వివిధ పాఠశాలల హెడ్మాస్టర్. తదితరులు పాల్గొన్నారు.



**బాలాపూర్ లో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బోనాల సందర్భంగా కాటమయ్య కంఠ మహేశ్వర స్వామి, సూరమాంబ అమ్మవార్లను కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, పీసీసీ కార్యదర్శి యెల్మేటీ అమరేందర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జూకంటి సురేష్ గౌడ్ కృష్ణంరాజు గౌడ్, మల్లేష్ గౌడ్, అరవింద్ గౌడ్, ధనరాజ్ గౌడ్, వంగేటి మధుసూదన్ రెడ్డి, అచన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.**

*-బాలాపూర్ జూలై 24 (నిఘా న్యూస్):*

# శేరిలింగంపల్లిలో కేటీఆర్ బర్త్ డే వేడుకలు

**శేరిలింగంపల్లి, జూలై 24 (నిఘాన్యూస్):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటి శాఖ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారకరామ రావు జన్మదిన వేడుకలను శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు చందానగర్ మున్సిపల్ ఆఫీస్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజా రంగారావు,శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన భారీ కేక్ ను కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వేడుకల్లో భాగంగా కేటీఆర్ బర్తడే మ్యాగజైన్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు పూర్తిగా విఫలం చెందాయని, కేవలం ఉచిత బస్సు ప్రయాణం తప్ప, మిగిలిన ఐదు హామీలు అమలు కావడం లేదన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణపై సవితి ప్రేమను ప్రదర్శిస్తున్నాయని అందుకు నిదర్శనం కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపించి,గుండు సున్నా కేటాయించిందని గుర్తు చేశారు.తెలంగాణలో రెండు జాతీయ పార్టీలకు చెరో 8 స్థానాలు దక్కిన ఆ పార్టీ నాయకులు తెలంగాణకు నిధులు తీసుకురావడంలో పూర్తిగా వైఫల్యం



చెందారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు,కోమండ్ల శ్రీనివాస్ రెడ్డి,పురుషోత్తం యాదవ్,మిద్దెల మల్లారెడ్డి,రవీ యాదవ్,బిఎస్ఎన్ కిరణ్, భాస్కరరావు,వాలా హరీష్ రావు, రాగం జంగయ్య యాదవ్,దారుగుపల్లి నరేష్, అంజమ్మ,రాజు ముదిరాజ్, అశోక్ యాదవ్,నారాయణ, రమేష్ గౌడ్,శామ్లెట్ శ్రీనివాస్, తిరుమలేష్,అనిల్ సింగ్, తాహెర్ ఖాదర్ ఖాన్, మాక్ బూల్, ప్రభాకర్,రామకృష్ణ, రోజా, శ్రీలత రెడ్డి, స్వరూప, పటేల్,సౌజన్య, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి,బాబు మియా, మల్లేష్,బాబు మోహన్ మల్లేష్ గణేష్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరితిత్తుల వ్యాధులతో అప్రమత్తం

### చిన్నపిల్లల వైద్య నిపుణులు

### డా.శిల్పిక రాణి



**తాండూరు, జూలై 24 (నిఘా న్యూస్):** చిన్నారులకు ఊపిరితిత్తుల వ్యాధి సోకితే నిర్లక్ష్యం చేయకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని చిన్నారుల వైద్య నిపుణులు డాక్టర్ శిల్పిక రాణి స్పష్టం చేశారు. శ్వాసకోశ వ్యాధిని సకాలంలో వైద్యం అందించక నిర్లక్ష్యం చేస్తే మాత్రం ప్రాణాంతకం అయ్యే పరిస్థితి దాపురిస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శిల్పిక రాణి మాట్లాడుతూ తాండూరు పట్టణ కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో చిన్నారుల వైద్య నిపుణులు నవజాత శిశువులకు, చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. ఊపిరితిత్తుల వ్యాధుల లక్షణాలు తెలిపారు. నిమోనియా లక్షణాలు, ఊపిరి అధికంగా తీసుకోవడం, జలుబు, జ్వరం, దగ్గు, ఆయాసం, ఆకలి తగ్గడం, చిరాకు కు గురి కావడం తదితర లక్షణాలు తెలిపారు. వైరస్ వల్ల వ్యాధి సోకితే 7నుంచి, 8 రోజులలో వైద్య సేవలు అందించి వ్యాధిని పూర్తిగా నయం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. బ్యాక్టీరియా వలన సోకే ఊపిరితిత్తుల వ్యాధికి యాంటీ బయాటిక్ ఔషధాలతో వారం నుంచి రెండు వారాలలోపు వ్యాధిని నయం చేయడం జరుగుతుందని తెలిపారు. కారణాలు తెలిపారు. దుమ్ము ధూళి అధికంగా ఉండే ప్రాంతాలలో నివసించడం, రోగ నిరోధక శక్తి తక్కువ ఉండడం, నవజాత శిశువుగా ఉన్నప్పుడు తల్లిపాలు పట్టించకపోవడం, నెలలు నిండక పుట్టిన చిన్నారులు, పుట్టుకతో గుండెకు అనారోగ్య సమస్య ఉండడం, తల్లికి ఊపిరితిత్తుల అనారోగ్య సమస్య ఉంటే, చిన్నారులకు సంక్రమించడం తదితర కారణాలు తెలిపారు. ఇమ్యునైజేషన్ లో భాగంగా చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా ఇప్పించాలని వెల్లడించారు.

# మానవత్వం ఉన్న మంత్రి శ్రీధర్ బాబు

### డిప్యూటీ మేయర్ ఇబ్రామ్ శేఖర్



**బాలాపూర్, జూలై 24 (నిఘా న్యూస్):** ఇటీవల జరిగిన ఒక సభలో పాల్గొన్న శ్రీధర్ బాబుతో తాను ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, టాయిలెట్లు నిర్వహణపై చేసిన వినతి దృష్ట్యా వెంటనే స్పందించి అడిషనల్ కలెక్టర్, కమీషనర్ కు ఆదేశాలిచ్చి, కార్యాచరణ మొదలు పెట్టడంతో ఆయన ధన్యవాదాలు తెలుపుతూ మంత్రికి అవగాహనతో పాటు మానవత్వం కూడా ఉందని నిరూపించుకున్నారని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రామ్ శేఖర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లు, మంచినీరు పై గత ఇరవై సంవత్సరాలనుండి ఆయా వేదికలపై పోరాడుతున్నానని, మహిళలు, విద్యార్థినిల ఆత్మగౌరవం దెబ్బ తింటుందని అన్నారు. కార్పొరేషన్ లో టాయిలెట్ల నిర్వహణ కోసం 25లక్షల నిధులు కేటాయించి టెండర్లకు పిలుస్తున్నందుకు పార్టీల కతీతంగా సహకరించిన మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కెఎల్ఆర్, మేయర్ బృందానికి తాను లేవనెత్తిన సమస్యలే గుర్తించినట్లుగా తెలిపారు. గుర్తించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఇది ఒక ప్రాంతానికి చెందిన సమస్య కాదని రాష్ట్రం వ్యాప్తంగా ఉందని, ఏ ప్రభుత్వం ఉన్నా సరే సమస్యలు మాత్రం అవే ఉన్నాయని అన్నారు. పేదవాడు బాగుపడాలంటే విద్య తప్పనిసరని, ఆదాయ వనరులు పెరుగుతేనే వారి బ్రతుకులు బాగుపడుతాయని అన్నారు. పేదల సమస్యలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తెస్తున్న నాయకులను ప్రోత్సహించాలని కోరారు.

# వెలువర్తి ఆరోగ్య కేంద్రంలో ఖాళీలను భర్తీ చేయండి

### కేర్చిపల్లి నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలి

**వలిగొండ, జూలై 24 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేర్చిపల్లి గ్రామానికి గతంలో వచ్చే నైట్ హాల్ట్ బస్సును వెంటనే పునరుద్ధరించాలని వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్వతంత్ర హోదా కలిపించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి సిపిఎం మండల కమిటీ సభ్యులు కందాడి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పోరుబాటలో భాగంగా కేర్చిపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ వద్ద ధర్నా నిర్వహించారు అందుబాటులో ఉన్న కారోబార్ కు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా వెలువర్తి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కేర్చుపల్లి గ్రామానికి నైట్ హాల్ట్ బస్సు వచ్చేదని ప్రస్తుతం ఇది రద్దు కావడం వల్ల గ్రామం నుంచి భువనగిరికి వెళ్లే ప్రజలు విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా కేర్చుపల్లి వెలువర్తి గ్రామాల మధ్యన ఉన్న బీటీ రోడ్డు ఇరువైపులా రోడ్డుకు అడ్డంగా వచ్చిన కంప చెట్ల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే చెట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. కెర్చుపల్లి నుండి కదిరేణి గూడెం వెళ్లే రోడ్డు గుంతలమయమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఫార్మేషన్ రోడ్డును వేయాలని డిమాండ్



చేశారు. వెల్వర్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన అక్కడ విధులు నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్లకు స్వతంత్ర హోదా కల్పించకపోవడం వల్ల ప్రజలకు సంతకాలు మిగతా అవసరాలు వచ్చినప్పుడు వేములకొండకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని వెంటనే హాస్పిటల్ కు స్వతంత్ర హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న మెడికల్ ఆఫీసర్ పోస్ట్ ను నైట్ వాచ్మెన్ స్లీపర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కల్లూరి ముత్యాలు సిపిఎం సీనియర్ నాయకులు దొడ్డి బిక్షపతి నాయకులు కందగట్ల సాయిరెడ్డి కందడి శ్రీనివాస్ రెడ్డి బుచ్చిరెడ్డి నరసింహ చంద్రయ్య గ్రామంలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లవి పాఠశాలలో క్రీడా పోటీలు

**బోడుప్పల్, జూలై 24 (నిఘా న్యూస్):** ఈ రోజుల్లో తనకు తాను రక్షించుకోవటం, ఇతరులను రక్షించటం యోధుల లక్షణం. ప్రస్తుత సమాజంలో టైక్వాండోలో ప్రతిభ కలిగి ఉండడం ఒక వరంగా చెప్పుకోవచ్చు. అలాంటి ప్రతిభను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని విద్యార్థులను ఉత్సాహపరచటానికి, 30 విద్యా సంవత్సరాలు పూర్తిచేసిన సందర్భంలో పల్లవి విద్యాసంస్థలు కీడోత్సవ్ అనే పేరుతో పాఠశాల అంతర్గత పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పల్లవి మోడల్ స్కూల్ బోడుప్పల్ లో టైక్వాండో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొనడానికి వివిధ పాఠశాలల నుండి బాల బాలికలు హాజరయ్యారు. ఈ పోటీలకు ముఖ్య అథితులుగా మేడ్చల్, మల్కాజ్గిరి టైక్వాండో అసోషియోషన్ జనరల్ సెక్రటరీ శివకుమార్, పాఠశాల ప్రిన్సిపల్ తనూజ, పల్లవి పాఠశాలల క్రీడాశాఖ అధినేత తాలిబ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం ముందుగా దీప ప్రజ్వలనంతో ప్రారంభమై పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. తదనంతరం పోటీలలో పాటించవలసిన నియమ నిబంధనలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ తనూజ మాట్లాడుతూ టైక్వాండో వలన విద్యార్థులు స్వీయ క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం, శారీరక ఆరోగ్యం, ఆత్మరక్షణను పెంపొందించుకుంటారని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ తనూజ పోటీలను ప్రారంభించారు. పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు పాఠశాల డైరెక్టర్ సుశీల్ కుమార్ అభినందనలు తెలియజేశారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.






వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా బండ్లగూడ కార్పొరేషన్ డివిజన్ నెంబర్ 17 లో వికాస్ నగర్ కాలనీ వాసులకు మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టిన బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ లతా ప్రేమ్ గౌడ్.

*-బండ్లగూడ జాగీర్, జులై 24 (నిఘా న్యూస్):*

# ఉత్తమ108 టెక్నీషియన్...

# అవార్డు అందుకున్న శశికుమార్



**వనపర్తి, జూలై 24 (నిఘా న్యూస్):** శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామానికి చెందిన ఎస్.శశి కుమార్ జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో 108 టెక్నీషియన్ గా గత 10సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నారు. శశి కుమార్ విధి నిర్వహణలో చాలా చురుకుగా ఉంటూ అత్యవసర సమయంలో గర్భిణీలను అంబులెన్స్ లో తరలించే సమయంలో అంబులెన్స్ లో ఎన్నో నార్మల్ డెలివరీ చేశారు. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్ లోని 108 ఆఫీసులో సీఈఓ ఖలీద్, ప్రోగ్రాం మేనేజర్ మహబూబ్ చేతుల మీదుగా వనపర్తి జిల్లా నుంచి ఉత్తమ టెక్నీషియన్ గా అవార్డు అందుకున్నారు. వీరితోపాటు గోపాల్ పేట మండల కేంద్రానికి చెందిన మహేష్ ఉత్తమ పైలట్ గా అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో ఈఎంఈ రత్నం, ఉదయ్ పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ

# పనులకు శంకుస్థాపన

### రాజేశ్వరి ఫేస్-2 కాలనీలో హరితహారం

### అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగా రెడ్డి



**అమీన్ పూర్, జూలై 24 (నిఘా న్యూస్):** అందరి సహకారంతో ఆమీన్ పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని సాయి అంబిక ఫేస్ 1 కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్ పనులకు బుధవారం చైర్మన్ పాండురంగ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం రాజేశ్వరి ఫేస్ 2 కాలనీలో ఏర్పాటు చేసిన 75వ వన మహోత్సవం హరితహారం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యపడుతుందని చెప్పారు. మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీలో ప్రజలకు మంచినీటిని అందిస్తున్నామని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని చైర్మన్ పాండురంగారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కృష్ణ, కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంబానీ మీద ఉన్న ప్రేమ..

### తెలంగాణ మీద లేకపాయే

### కాంగ్రెస్ నాయకులు బొబ్బిళ్ళ పాటి బాబురావు



**మధిర, జూలై 24 (నిఘా న్యూస్):** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు బొబ్బిళ్ళ పాటి బాబురావు విమర్శించారు.బుధవారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు.మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టిందని విమర్శించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు నిధుల కేటాయింపు సరిగా లేదని అన్నారు. తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులు,ఎనిమిది బిజెపి ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి మాత్రం బడ్జెట్లో మోడీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. మోడీకి ఆదాని, అంబానీ మీద ఉన్న ప్రేమ తెలంగాణ పైన లేదని మండిపడ్డారు. నిరుద్యోగులకు బడ్జెట్లో అన్యాయం జరిగిందన్నారు. అలాగే బడ్జెట్లో దళిత సాధికారతకు తగిన కేటాయింపులు చేయకపోవడం,దళితులకు ఉపాధి ఆసరాగా నిలుస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి దళిత సాధికార నుంచి కేంద్రం ప్రభుత్వం పక్కకు తప్పుకుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా దళితులు 20 శాతం జనాభా ఉండగా 16 శాతం నిధులు మాత్రమే కేటాయించారని పేర్కొన్నారు.

# మీర్పేట్ లో

# కేటీఆర్ జన్మదిన వేడుకలు




**బాలాపూర్, జూలై 24 (నిఘా న్యూస్):** మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదినం పురస్కరించుకొని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన ఐటీ మంత్రిగా గత పది సంవత్సరాలుగా ఎన్నో ఐటీ పరిశ్రమలు తెచ్చి యువతకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. పురపాలక శాఖ మంత్రిగా హైద్రాబాద్ లో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ లు నిర్మించి, నగరాన్ని ఎంతో అభివృద్ధి చేసి, ఒక. ఐకానిక్ నగరంగా తీర్చిదిద్దారని అన్నారు. దూర దృష్టి, విజనరీ నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్ గౌడ్, జనరల్ సెక్రటరీ శ్రీను నాయక్, వైస్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి, మహిళా అధ్యక్షురాలు సునీతా బాల్ రాజ్ ల్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**దమ్మపేట, జూలై 24 (నిఘా న్యూస్):** దమ్మపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కటింగ్ చేశారు, ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు కేటీఆర్ మరెన్నో జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రావు జోగేశ్వరరావు, సోయం వీరభద్రం, దొడ్డ రమేష్, ధార యుగంధర్, జిన్నా, బెక్కం వెంకటేశ్వరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, రూప రాంబాబు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరులో

# కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మోత్కూరు, జూలై 24 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా బుధవారం మోత్కూరు పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పొన్నెబొయిన రమేష్, పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు తీపిరెడ్డి మెఘారెడ్డి, కొణతం యాకూబ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మి,గజ్జి మల్లేష్, రాష్ట్ర నాయకులు మర్రి అనిల్,మండల,పట్టణ మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత,కట్ట ఇంద్రజ్యోతి,కొండ సోమల్లు, మాజీ సర్పంచులు బయ్యని పిచ్చయ్య,బత్తిని తిరుమలేష్,మొరిగాల వెంకన్న,మండల యూత్ అధ్యక్షులు గనగాని రాజేష్,పొన్నెబోయిన మచ్చగిరి నాయకులు చుక్క వెంకన్న,చల్లోటి నరేష్,అన్నందాస్ విద్యాసాగర్,బందెల శ్రీను తదతరులు పాల్గొన్నారు.

# మణికొండలో

# కేటీఆర్ జన్మదిన వేడుకలు

### హాజరైన బిఆర్ఎస్ నాయకులు

### పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



**మణికొండ, జులై 24 (నిఘా న్యూస్):** మణికొండలో మాజీ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన వేడుకలను మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ కొందరు పార్టీ మారినంత మాత్రాన పార్టీకి నష్టం లేదన్నారు. రానున్న రోజుల్లో పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు ఇలాగే సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ నేతలు కార్యకర్తలకు గులాబీ బాస్ ఎల్లవేళలా అండగా ఉంటారని భరోసా కల్పించారు.ఈ కార్య క్రమంలో సీతారాం ధూళిపాళ,డాక్టర్ కర్నాటి శ్రీనివాస్, మణికొండ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, కౌన్సిలర్లు వసంత్ రావ్ చౌహాన్,ఆలస్యం నవీన్ కుమార్,మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి,సీనియర్ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య,డి.నర్సింగ్ రావు,అందె లక్ష్మణ్ రావు,ఉపేంద్రానాథ్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్,బత్తిని కీర్తిలతా గౌడ్, విజయలక్ష్మి,శ్రీకాంత్, షేక్ ఆరిఫ్, రామ సుబ్బారెడ్డి,సురేఖ, యువ నాయకులు మహేష్,బాబు, దిలీప్, కిరణ్ భాను,బాలాజీ, తిరుపతి ఎల్లాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విధానాలకు అతీతంగా... కమ్యూనిస్టులు ఏకం కావాలి

**ఎంసిపిఐ(యు) పోలిట్బ్యూరో సభ్యులు కాటం నాగభూషణం**



**శేరిలింగంపల్లి, జూలై 24 (నిఘా న్యూస్):** దేశంలో బిజెపి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలో ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్ని చైతన్యం చేసి పోరాడేందుకు కమ్యూనిస్టులం ఏకం కాకపోతే ప్రజలలో మరింత పలుచన పడతామని ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు కాటం నాగభూషణం అన్నారు. మియాపూర్ ముజఫర్ అహ్మద్ నగర్ లో రెండు రోజులపాటు జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి మాట్లాడారు. దేశంలో బిజెపి బలహీన పడిన అది ఈ రెండు నెలల కాలంలో అనుసరిస్తున్న పరిపాలన విధానాలను పరిశీలించినప్పుడు అధికారం కోసం సీట్లు తగ్గిన, పాలనలో గతం కంటే ఎక్కువ ప్రజా వ్యతిరేక విధానాలను చేపట్టిన పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రాల హక్కులను హరిస్తున్న తీరు, దేశంలో అట్టడుగు వర్గాల పై పెరిగిన దాడులు అన్ని బిజెపి మతోన్మాద ఫాసిస్టు దృక్పథాన్ని స్పష్టం చేస్తుందన్నారు. కార్పొరేట్ విధానాలను బలపరిచే తరహాలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీలతో కూడా ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని ఈ ప్రమాదం గుర్తించి దేశంలో కమ్యూనిస్టు పార్టీలు అన్ని ఏకం కావడం,లేదా కనీస అంగీకృత కార్యక్రమం రూపొందించుకొని దేశంలో నియంతృత్వ మనువాద, కార్పొరేట్ ఫాసిస్టు, దోపిడీ పాలకవర్గంకు వ్యతిరేకంగా ఉద్యమ కార్యాచరణ చేపట్టాలన్నారు. అందులో బాగంగా యంసిపిఐ(యు) – ఆర్ఎంపిఐలతో కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి ఏకం కావడానికి నిర్ణయం చేసుకున్నామని, మిగితా శక్తులను ఏకం చేయటానికి యంసిపిఐ(యు) పూనుకుంటుందని ఈ దశలో కమ్యూనిస్టులు అంతా కలిసి రావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వల్లెపు ఉపేందర్ రెడ్డి, వనం సుధాకర్, కుంభం సుకన్య,వరికుప్పల వెంకన్న, ఎన్ రెడ్డి హంసా రెడ్డి, వి.తుకారాం నాయక్, గోనె కుమారస్వామి, మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోతు జబ్బర్ నాయక్, మైదంశెట్టి రమేష్,నర్రా ప్రతాప్, కంచ వెంకన్న,గుండె బోయిన చంద్రయ్య, కుసుంబ బాపురావు, పల్లె మురళి, వంగాల రాగసుధ, తాండ్ర కళావతి, అంగడి పుష్ప, పి.బాగ్యమ్మ, కనుకం సంధ్య, గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్రాలలో... పదవులను కాపాడుకునే బడ్జెట్

**తెలంగాణకు బిజెపి మొండి చేయి చూపింది**

**సిడిసి చైర్మన్ కాసాల బుచ్చి రెడ్డి**



**సంగారెడ్డి, జులై 24(నిఘా న్యూస్):** కాంగ్రెస్ రాష్ట ప్రభుత్వం రాష్ట ప్రయోజనాల కోసం పనిచేయడం లేదనీ వారి పదవుల కాపాడుకోవడం కోసం పని చేస్తున్నారని సిడిసి చేర్మేన్ కాసాల బుచ్చి రెడ్డి ధ్వజమెత్తారు. బుదవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నుంచి 8 ఎంపీలు బిజెపి పార్టీ నుంచి 8 మంది ఎంపీలు ఉన్న కేంద్ర బడ్జెట్ లో నిధులు మంజూరు చేయించాలేక పోయారని పేర్కొన్నారు. రాష్ట అభివృద్ధి బిజెపి పార్టీ అడ్డు కొట్టు%శీ%దాని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటం చేస్తారనే అనుకుంటే ప్రజల ఆకాంక్షల పై నీళ్లు చల్లారని పేర్కొన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీ ఎంపీలు పదవుల కాపాడటం కోసం తిప్పలు పడుతూన్నారని తెలిపారు. రాష్ట ప్రయోజనాలను గాలికి వదిలేశారని ఆరోపించారు. కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ తమ పదవులు బచావో బడ్జెట్ లాగానే ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పెద్ద మొత్తంలో పన్నులు కేంద్ర ప్రభుత్వం రాబట్టు తున్నా నిధుల కేటాయింపులో మాత్రం వివక్ష చూపుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలు కట్టిన పన్నులు మాత్రం కావాలి తప్ప కేంద్రానికి రాష్ట్ర ప్రయోజనాలు పట్టవా ప్రశ్ని%శీ%చారు.కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి ,బండి సంజయ్ మిగతా ఎంపీలు దొందు దొందే అనే విధంగా ఉండటం దురదృష్ట కారమని అన్నారు.ఎంపీలు బడ్జెట్లో సవరణ కోరాలని డిమాండ్ చేశారు. సబ్ కా సత్ సబ్ కా వికాస్ ప్రధాని మోడీ ప్రభుత్వంలో లేదనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి , మ్యాకం విఠల్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## పన్నులు కడుతున్న ప్రజలకు... పాలకులు ఇచ్చిన వరాలు

# డెంగ్యూ, మలేరియా

**సిరిసిల్ల, జులై 24(నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని పద్మా నగర్ కాలువ పైన నిర్మించిన ఫిల్టర్ బెడ్ పని చేయక పోగా లక్షల రూపాయల ప్రజలధనం దుర్వినియోగం కాగా ముందు చూపు లేకుండా నిర్మించడం వలన కాల్వ ద్వారా వచ్చే మురికి నీరు ఫిల్టర్ కాకపోగా చుట్టుపక్క ఉన్న ప్రజలకు డెంగు మలేరియా లాంటి వ్యాధులను బహుమతిగా ఇస్తుంది. ఈ మురికి కాలువ తారకరామా నగర్ నుండి మొదలుకొని కొత్తచెరువు వరకు విస్తరించి ఉంది.ఈ కాలువకు ఆనుకొని ఇరువైపులా దాదాపుగా పదుల సంఖ్యలో వార్డులకు సంబంధించిన ప్రజలకు ఇబ్బందుల గురిచేస్తుంది. ఈ కాలువ ముందు భాగంలో కొత్తచెరువు దగ్గర పద్మా నగర్ వద్ద ఫిల్టర్ బెడ్ నిర్మించడంతో అధికారుల అనాలోచన వల్ల కాలువ నుండి వచ్చే మురికి నీరు ఫిల్టర్ అడ్డంగా నిర్మించడంతో సాఫీగా వెళ్లలేక అశోక్ నగర్ అనంత నగర్ వెంకంపేట సర్దార్ నగర్ బస్టాండ్ మొదలుకొని శాంతినగర్ వరకు వరద ముప్పుకు గురవుతూ ప్రజల ఇండ్లలోకి మురికి నీరు పోయి నిత్యావసర బియ్యం వంట సామాగ్రి మునిగి పోవడమే కాకుండా డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులు సోకి దావఖానలు తిరగలేక ప్రజలు కొంపలు అమ్ముకుంటున్నా, అధికారులకు గానీ పాలకులకు గానీ చీమ కుట్టినట్టుగా లేకుండా దున్నపోతు మీద వర్షం పడ్డట్టు వ్యవహరించడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ప్రజలు ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన గాని గత ఐదు సంవత్సరాల నుండి






ఇద్దరు కలెక్టర్లు ఇద్దరు మున్సిపల్ కమిషనర్లు సందర్శించి వెళ్లినా గాని ఫిల్టర్ బెడ్‌కు శాశ్వత పరిష్కారం చూపించలేకపోతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే ఆగమేఘాల మీద వచ్చి సందర్శించి వెళ్తారే తప్ప శాశ్వత పరిష్కారం చూపలేకపోతున్నారు. ఫలితంగా చుట్టూ పక్క ప్రజలకు ఇండ్లలోకి నీరు రావడమే కాకుండా ఫిల్టర్ బెడ్ ముందు భాగంలో దాదాపుగా 20 మీటర్ల లోతుతో 50 మీటర్ల పొడవు వరకు గుంతను నిర్మించి ముందు భాగంలో అడ్డుగా గోడ నిర్మించడంతో గత 7,8, సంవత్సరాల నుండి నీరు నిలువ ఉండడంతో దోమలు స్థిర నివాసాలు ఏర్పరచుకొని చుట్టుపక్కల ప్రజలకు డెంగు మలేరియా లాంటి సంక్షేమ పథకాలను మాత్రం అందిస్తున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే సీజనల్ వ్యాధుల గురించి నీరు నిల్వ ఉంచరాదు దోమలు వృద్ధి చెందుతాయని ప్రజాధనంతో ప్రకటనలు ఇచ్చే మున్సిపల్ అధికారులకు ఏళ్ల తరబడి ఇక్కడ నిలిచి ఉన్న మురికి నీరు కనబడడం లేదా ప్రకటనలు ఇస్తే పోయేది ప్రజల సొమ్మే మాదేం పోదు కదా అనుకుంటున్నారా, మీరు జీతాలు తీసుకునేది ప్రజల సొమ్మని గుర్తుంచుకోవాలి. ఇకనైనా మున్సిపల్ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని ఈ ఫిల్టర్ బెడ్ కు శాశ్వత పరిష్కారం కనుగొని వరద ముప్పు నుండి కాపాడి సీజనల్ వ్యాధులు ప్రజలకు రాకుండా వేగవంతంగా చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు అశోక్ నగర్ అనంత నగర్ ప్రజలు కోరారు.

## కాలనీలు, బస్తీలు... పరిశుభ్రంగా ఉంచుకుంటే ఐదు లక్షల బహుమతి

**ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్**

**ఉప్పల్, జూలై 24 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఉప్పల్ సర్కిల్ బస్తీలకు, కాలనీలకు బంపర్ ఆఫర్‌ను ప్రకటించారు. ప్రతి కాలనీ, బస్తీ పరిశుభ్రంగా ఉంచడానికి ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ప్రత్యేక శ్రద్ధ వహించి నూతన విధానాలతో ముందుకు వెళుతున్న నేపథ్యంలో జి.హెచ్.ఎం.సి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ప్రోత్సహిస్తూ పారిశుద్ధ్యంలో సర్కిల్‌ను హైదరాబాద్‌లో ఉన్న మిగతా సర్కిల్‌లకు ఆదర్శంగా నిలిపేందుకు అడుగు ముందుకు వేస్తూ బస్తీలకు కాలనీలకు ప్రోత్సాహాన్ని అందిస్తూ ఒక ప్రకటన చేశారు. సర్కిల్లో ఏ కాలనీ వారైనా బస్తీ వారైనా ఈ ప్రోత్సాహానికి అర్హులే. కాకుంటే కాకుంటే ఇందుకు కొన్ని నిబంధనలు అనుసరించాలని సూచించారు.ప్రతి కాలనీ / బస్తి కి ఐదు లక్షలు మీ కాలనీ బస్తిలో అందరూ చెత్త ఆటో వారికి ఇస్తున్నారా స్వచ్ఛ ఆటో వారికి చెత్త సేకరించే వారికీ ప్రతి నెల అందరు డబ్బులు ఇస్తున్నారా, వీక్లీ మార్కెట్ వ్యాపారులు కూరగాయల చెత్తని అక్కడే వదిలేయ కూడదు. మీ కాలనీ బస్తి లో ని ఖాళీ ప్రదేశంలో రోడ్ పైన చెత్త వేయడం లేదా, జి.హెచ్.ఎం.సి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ఉప్పల్ సర్కిల్ బస్తీలకు, కాలనీలకు అందించబోయే బంపర్ ఆఫర్ ను అందిస్తున్నారు. సర్కిల్లో ఏ కాలనీవారైనా బస్తీ వారైనా ఈ ప్రోత్సాహానికి అర్హులే, బస్తీలో లేదా కాలనీలో ప్రతి ఇంటి నుండి వ్యాపార స్థలాల నుండి జి.హెచ్.ఎం.సి స్వచ్ఛ ఆటో వారికి మాత్రమే చెత్తను అందించి నెలవారి డబ్బులు చెల్లించాలి. అందుకు సంబంధిత వెల్ఫేర్ అసోసియేషన్ వారు ప్రతి ఇంటి




యజమానిని మోటివేట్ చేసి చెత్తను ఆటో వారికి వేయించేట్టు చొరవ తీసుకోవాలి. సంబంధిత కాలనీలో ఎక్కడ కూడా జివిపి చెత్త కుప్ప కనిపించకూడదు. జీ.వీ.పీ ఉన్న ప్రాంతంలో తప్పనిసరిగా వెల్ఫేర్ అసోసియేషన్ వారు సొంతగా నూతన టెక్నాలజీతో ఇటీవల సర్కిల్లో సామాజిక బాధ్యత కింద సిఎస్ఆర్ ఫండ్ విధానం ద్వారా కెమెరా విత్ మైక్ ను ఏర్పాటు చేయాలి. ఇలా చేసిన కాలనీ లేదా బస్తీని గుర్తించి జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ గారు సంబంధిత కాలనీ లేదా బస్తీకి ఐదు లక్షల రూపాయలు డెవలప్మెంట్ ఫండ్ కింద మంజూరి చేస్తారు. ఆ డబ్బుతో వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిర్ణయించుకున్న ప్రకారం డెవలప్మెంట్ వర్క్స్ కు ఆ డబ్బును ఉపయోగించుకొని వచ్చునని తెలిపారు. అన్ని కాలనీలు, బస్తీల వెల్ఫేర్ అసోసియేషన్ ఈ యొక్క సదవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. బస్తీ, కాలనీవాసులకు ఉప్పల్ సర్కిల్ తరపున పారిశుద్ధ్య విభాగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన వెల్లడించారు.

## ఈ నెల 28, 29న ఉచిత వాస్తు జ్యోతిష్యం

**మన చేతుల్లోనే మన భవిష్యత్తు**

**జ్యోతిష్య వాస్తు శాస్త్రజ్ఞులు, మహావిద్యోపాసక బ్రహ్మశ్రీ చిలుకూరి శ్రీనివాస మూర్తి**



**మేడిపల్లి, జూలై 24 (నిఘా న్యూస్):** ఉచిత జ్యోతిష్య, వాస్తు సలహా శిబిరం భవిష్యత్తు మన చేతిలోనే ఉంది. అత్యధిక ప్రజలు మానసిక అశాంతికి గురవుతున్న ప్రస్తుత పరిస్థితులలో వారి కుటుంబములలో ఆధ్మాత్మిక, ఆది భౌతిక, ఆది ద్యైవికమైన దుఃఖత్రయముల విముక్తి కోసం ప్రముఖ జ్యోతిష్య వాస్తు శాస్త్రజ్ఞులు, మహావిద్యోపాసక బ్రహ్మశ్రీ చిలుకూరి శ్రీనివాస మూర్తి నేతృత్వమున శ్రీ లక్ష్మీ గణపతి జ్యోతిష్యాలయం 25వ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ లక్ష్మీగణపతి వేదిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులు ఉచిత జ్యోతిష్య, వాస్తు సలహా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శులు ఒక ప్రకటనలో తెలిపారు. మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సంస్థ కార్యాలయములో ఏర్పాటు చేస్తున్నట్లు జ్యోతిష్య, వాస్తు సలహా శిబిరం ఈ నెల 28, 29వ తేదీలలో వుంటుందని వారు వివరించారు. ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో మానసికంగా శారీరకంగా అనేక ఒడిదుడుకులకు గురి అవుతున్న కారణంగా ఈ శిబిరం అత్యంత ఉపయోగకరంగా ఉంటుందని, శిబిరంలో పాల్గొన దలచిన వారు ముందుగా సెల్ నెంబరు. 9440054929 ద్వారా తమ పేర్లను నమోదు చేసుకొని స్వయంగా నిర్ణీత సమయంలో హాజరవ్వాలని సంస్థ కార్యదర్శులు విజ్ఞప్తి చేశారు.

## ఆహారపు అలవాట్లపై విద్యార్థులకు అవగాహన




శ్రీకాళహస్తి, జూలై 24 (నిఘా న్యూస్) శ్రీకాళహస్తిపట్టణంలోని ది స్కూల్ నందు బుధవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం జరిగింది. కిండర్ గార్డెన్ విద్యార్థులచే ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలు ప్రదర్శనను విద్యార్థులు అందరూ తిలకించారు. ఈ సందర్భంగా హెడ్ మిస్ట్రెస్ పి.విశాల మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో విద్యార్థి దశలోనే ఆహారపు అలవాట్లను గురించి తెలియ జేయాల్సిన అవసరం వుందన్నారు. బయట తయారు చేసే ఆహార పదార్థాలకు జంక్ ఫుడ్స్ కు దూరంగా వుండాలని, ఇంట్లో తయారు చేసిన ఆహారం మాత్రమే తినాలని వివరించారు. విద్యార్థులకు ఆహార పదార్థాలపై అవగాహన కల్పించేందుకే ఈ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.


## కారేపల్లిలో రైల్వే లైన్ ఏర్పాటుపై సమీక్ష



**కారేపల్లి, జూలై 24 (నిఘా న్యూస్):** కారేపల్లి మండలం మీదుగా రెండో రైల్వే లైను ఏర్పాటుపై కారేపల్లి పంచాయతీ కార్యాలయం బుధవారం రైల్వే శాఖ సమావేశం ఏర్పాటు చేశారు. తహశీల్దార్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో రైతుల అభిప్రాయాలను సేకరించారు. అనంతరం సర్వే నిర్వహించారు. కాగా, మండలంలో సుమారు 30 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో రైల్వే శాఖ సర్వేయర్ కె.అరుణ, ఏఈలు ప్రశాంత్ శ్రీకాంత్, రెవెన్యూ సర్వేయర్ కిరణ్ పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను.. ప్రశ్నించండి ప్రసాదం పుచ్చుకోండి






- **కాప్రాలో అడ్డు అదుపు లేకుండా యధేచ్ఛగా నిర్మాణాలు**
- **పొందిన అనుమతులకు చేస్తున్న నిర్మాణాలకు సంబంధమే ఉండదు**
- **ఈ దందా వెనుక రాజకీయ దళారులు టౌన్ ప్లానింగ్ అధికారులే ప్రధాన సూత్ర దారులు**

**కాప్రా, జూలై 24 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజక వర్గం కాప్రా సర్కిల్ పరిధిలో నూతన భవన నిర్మాణాలకు సంబంధించి జీహెచ్ఎంసి, టౌన్ ప్లానింగ్ నియమ నిబంధలకు పట్టింపులేదు. తీసుకున్న అనుమతులకు చేస్తున్న నిర్మాణాలకు ఎక్కడా పొంతన ఉండదు. అడ్డు అదుపు లేకుండా జరుగుతున్న ఈ దందా వెనక దిగజారుడు రాజకీయ నేతలు, అవినీతి అధికారులదే కీలక పాత్ర అనేది జగమెరిగిన సత్యం. ప్రతి నిర్మానానికి లక్షల్లో అధికారులకు లంచాలు, భవన నిర్మాణ స్థాయిని బట్టి రాజకీయ నాయకులకు ముడుపు తీసుకోవడం బహిరంగ రహస్యమే జీహెచ్ఎంసి టౌన్ ప్లాన్ నియమ నిబంధనలు, చట్టాలను ఉల్లంఘిస్తు బిల్డర్లు, భవన యజమానులు యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతూ ప్రధాన వీధుల వెంట కాలనీల్లో భవిష్యత్తు లో వచ్చే ఆస్కారం ఉన్న సమస్యలు సృష్టించి పెడున్నారు. బిల్డర్లు, రాజకీయ నాయకులు, జిహెచ్ఎంసి అధికారులు సిండికేట్ గా మారి అక్రమ నిర్మాణాల దందా యదేచ్ఛగా నడుపుతూ ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయాలు గండి కొట్టి దండుకుంటున్నారు. సర్కిల్ పరిధి హెచ్ బి కాలనీ, మల్లాపూర్, నాచారం, చర్లపల్లి ఏఎస్ రావు నగర్, డివిజన్ల పరిధిలో జరుగుతున్న కొత్త నిర్మాణాలకు సంబంధించి ఎటు చూసినా చట్టాలను ఉల్లంఘిస్తూ చేస్తున్న నిర్మాణాలే దర్శనం ఇస్తాయి. తీసుకునేది రెసిడెన్షియల్ అనుమతులు కట్టేవి మాత్రం వ్యాపార భవనాలు.రోడ్డు వైండింగులు, సెట్ బ్యాక్స్, డీవియేషన్స్, సెల్లార్ నిర్మాణాలపై జీహెచ్ఎంసీలో కచ్చితమైన మాస్టర్ ప్లాన్ నియమాలు ఉన్నా, అవేవి పాటిస్తున్న దాఖలాలు ఇక్కడ కనిపించవు అంతే కాదు అదనపు అంతస్థ వేస్తున్నా అడిగే వారు రానే రారు అనే ఆరోపణలు ఉన్నా పెద్దగా పట్టింపు ఉండదు. అక్రమ నిర్మాణ దారులను ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానం, దాట వేత దోరణి ప్రదర్శిస్తున్న పరిస్థితి ఇక్కడ కనిపిస్తాయి. ఆయా డివిజన్ల పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణ దందాలకు స్థానిక కార్పొరేటర్ల అండగా ఉండి అన్ని తామై నడిపిస్తారు అని ఆధారాలతో కూడిన ఆరోపణలు ప్రజల నుంచి వున్నాయి. ఎవరికి ఎంత ఇవ్వాలో నిర్ణయించేది వీరే ప్రశ్నించే వారికి ప్రసాదం పెట్టి అండలు కొట్టేస్తున్న వైనం కాప్రా సర్కిల్ పరిధిలో జరుగుతోంది. లక్షలకు లక్షలు లంచాలు తీసుకుంటూ ఇటువంటి నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న ఏమని అభివర్ణించాలి. సర్కిల్ పరిధిలో ఇటువంటివే అనేక జరుగుతున్నాయి. చట్ట ఉల్లంఘనలకు పాలుపడుతూ కోట్ల రూపాయల అక్రమ నిర్మాణ దందా ఇక్కడ జరుగుతుంది. ప్రశ్నించే వారికి ప్రసాదం పెట్టి బిల్డర్లు, రాజకీయ నాయకులు, అధికారులు కోట్లు కొల్లగొడుతున్నారని ప్రజల నుంచి ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

## తెలంగాణను నిండా ముంచిన.. బడే బాయ్ చోటే బాయ్

- **నిధులు రాబట్టడంలో కాంగ్రెస్ బిజెపి విఫలం**
- **పటాన్ చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ నేతలు**




**పటాన్‌చెరు, జూలై 24 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని పటాన్ చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. బుధవారం రామచంద్రాపురంలో బీఆర్ఎస్ నేత వెన్నవరం ఆదర్శ్ రెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదర్శ్ రెడ్డితో పాటు పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు కోలన్ బాల్ రెడ్డి, గడిల శ్రీకాంత్ గౌడ్, వెంకటేశం గౌడ్ మాట్లాడారు. ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ ప్రస్తావనే లేకపోవడం శోచనీయమన్నారు. బడా భాయ్, చోటా భాయ్ అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, 8 చొప్పున ఉన్న కాంగ్రెస్, బిజెపి ఎంపీలు తెలంగాణకు నిధులు తేవడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. బడ్జెట్‌లో తెలంగాణకు ఒక్క రూపాయి కేటాయించక పోవడం చూస్తే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు రాష్ట్ర ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. బీఆర్?ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ ఎన్నో ప్రతిపాదనలు కేంద్రానికి పెట్టాడని గుర్తు చేశారు. స్వీయ పరిపాలన తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అందుకే బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు తండ్రి పాత్ర పోషించాల్సి ఉండగా బడ్జెట్ లో తెలంగాణపై వివక్ష చూపిందని ఆరోపించారు. కెసిఆర్ నాయకత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్దే తప్ప కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లో డివిజన్‌లో అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. సిఎంగా కేసీఆర్ 3 దివిజన్లకు 10 కోట్లు మంజూరు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి టెండర్లను కూడా రద్దు చేసి నిరంకుశ పాలన సాగిస్తోందని మండిపడ్డారు. 16 మంది కాంగ్రెస్ బిజెపి, ఎంపీలు ఉండి రాష్ట్రానికి 16 రూపాయలు తీసుకు రాకపోవడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మరోసారి మొండి చేయి చూపిందని మండి పడ్డారు. జాతీయ పార్టీలు గెలిస్తే రాష్ట్రానికి మేలు జరుగుతుందని ప్రజలు గెలిపిస్తే బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు రాష్ట్రానికి రూపాయి తీసుకురాకుండా ప్రజలను మోసగించారని విమర్శించారు. గడిల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కల్లబొల్లి మాటలతో అధాకారంలోకి వచ్చిన కాంగ్రెస్? పార్టీ తెలంగాణ ప్రజలకు నయవంచనకు గురి చేసిందని అన్నారు. బడా భాయ్–చోటా భాయ్ లమంటూ ప్రధానితో కేవలం ఫోటోలకు ఫోజిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అవసరాలను సాధించలేకపోయారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు నయా పైసా కేటాయించకపోవడం దారుణం అన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ గత పదేళ్లుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెగ తెలంగాణకు బడ్జెట్లో తీవ్ర అన్యాయం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు గెలిపించిన బిజెపి, కాంగ్రెస్ ఎంపీలకు నిధులు అడిగే ధైర్యం లేక తెలంగాణ మరోసారి మోసపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు నిధులు తేవడంలో విఫలమైన బిజెపి, కాంగ్రెస్ ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, క్రాంతి చందు సనాల వెంకట్ రెడ్డి నర్సింహా కుతుబుద్ధిన్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com